Follow: @ANNTELUGU

ANN తెలుగు

09-05-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్

సంపుటి- 22 సంచిక-157 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## మొదలుపెట్టింది పాకిస్థానే

- మేం స్పందిస్తున్నాం అంతే
- పాక్ ఉగ్ర బుద్ధిపై విక్రమ్ మిస్రీ ఫైర్

02





## పాకిస్థాన్‌ను మట్టిలో కలిపేస్తాం

### మేం తల్చుకుంటే ప్రపంచ పటంలో ఉండరు

ఆపరేషన్ సింధూర్‌తోనే ఉగ్రవాదులకు సమాధానం

సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** దేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తామంతా శాంతిని ప్రోత్సహించే వాళ్లమేనని, కానీ దాన్ని చేతకానితనంగా తీసుకొని దేశ ప్రజలను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదన్నారు. ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు కేంద్రం చేస్తున్న చర్యలకు అంతా సహకరించాల్సిందేనని పేర్కొన్నారు. దేశమంతా ఏకమవ్వాలని పిలుపు నిచ్చారు. గురువారం ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నెక్లెస్ రోడ్‌లో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ అని వివరించారు.

మిగతా 2లో

# యుద్ధం!

## హైటెన్షన్

### భారత్-పాక్ సరిహద్దుల్లో హోరాహోరీ

- జమ్మూ లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్ దాడులు
- పాక్ డ్రోన్లను పేల్చేసిన భారత క్షిపణి రక్షణ వ్యవస్థ
- మిసైళ్లు, ఆత్మాహుతి డ్రోన్‌లతో దాడికి ప్రయత్నం
- 8 పాకిస్థానీ మిస్సైళ్లను ఎస్400 సిస్టమ్‌తో ధ్వంసం చేసిన సైన్యం
- లాహోర్, రావల్పిండి సహా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌పై భారత డ్రోన్ల దాడి
- జమ్ము, రాజస్థాన్ కచ్, బుజ్, మొహాలీ, చండీగఢ్‌లో బ్లాక్ అవుట్
- విమానాశ్రయాల్లో భద్రత కట్టుదిట్టం.. ఢిల్లీ-పంజాబ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధాంతరంగా రద్దు
- ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధానితో అజిత్ దోవల్ భేటీ
- దాడులు చేస్తూ యుద్ధం కోరుకోవడం లేదని పాక్ ఆర్మీ ప్రకటన

03

## రాకాసి పాకిస్థాన్ బరితెగింపు

**మహా, నెట్‌వర్క్ :** నరాలు తెగే ఉత్కంఠ. రాకాసి పాకిస్థాన్ ఆపరేషన్ సిందూర్‌తో సతమతమై ఇపుడు భారత్‌పై వరుస దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీ పాకిస్థాన్‌కు చెందిన జెఎఫ్-17 యుద్ధ విమానాలను కూల్చివేసింది. అదేవిధంగా 12 అత్యాధునిక డ్రోన్లతోపాటు S400ను ప్రయోగించి గాల్లోనే బ్లాస్ట్ చేశారు. అయితే, జెఎఫ్-17 యుద్ధ విమానాలు కూలిపోయినట్లుగా పాక్ కూడా ధృవీకరించింది. అదేవిధంగా పోఖ్రాన్‌లో పాక్ మిస్సైల్‌ను కూడా పేల్చేశారు. ఈ క్రమంలోనే భారత్-పాక్ సరిహద్దు నగరాల్లో బ్లాక్ అవుట్ ప్రకటించారు. జమ్ము, జైసల్మేర్, జలంధర్, అమృత్‌సర్ ప్రాంతాల్లో ప్రత్యర్థి పాక్ దాడికి పాల్పడకుండా.. పవర్ కట్ చేశారు. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది.



### జైషే మహమ్మద్ కమాండర్ అబ్దుల్ రవూఫ్ అజార్ హతం

ఆపరేషన్ సిందూర్‌లో భారత బలగాల దాడిలో మృతి

1999 ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో రవూఫ్ కీలక సూత్రధారి

02

### సరిహద్దు రాష్ట్రాల్లో హై అలర్ట్

- రాత్రి విద్యుత్ సరఫరా బంద్
- పాఠశాలలకు సెలవులు.. ఏ క్షణమైనా యుద్ధానికి రెడీ
- పంజాబ్‌లో హై టెన్షన్.. జమ్ము, పంజాబ్, రాజస్థాన్‌ల అప్రమత్తం

02

## దండకారణ్యంలో తుపాకుల మోత

- పోలీసులు, మావోలకు మధ్య హోరాహోరీ కాల్పులు
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు పోలీసులు మృతి
- నిఘా సమాచారంతో గాలింపు చేపడుతుండగా ఘటన
- మరో ఎనిమిది మావోయిస్టులను మట్టుబెట్టిన భద్రతా బలగాలు

03





## మాది పేదల ప్రభుత్వం

- దొరల కోసమో, పాలకుల కోసం పనిచేయం
- ఎన్ని అప్పులున్నా పథకాలు అమలు చేస్తాం
- బీఆర్ఎస్ గాలికొదిలేసిన వైద్య రంగాన్ని గాడిలో పెడుతున్నాం
- కేసీఆర్.. ఫాంహౌస్‌లో పడుకుని ప్రేలాపనలా?: డిప్యూటీ సీఎం భట్టి
- ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన
- విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాం: పొంగులేటి
- ఖమ్మానికి మరో మణిహారం: మంత్రి తుమ్మల

03



## వెనక్కి తగ్గేది లేదు

### హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

- చెరువుల ఆక్రమిస్తే ఎంత పెద్దవారైనా ఉపేక్షించం
- అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు..
- ఎవరేమనుకున్నా అక్రమ కూల్చివేతలు ఆగవు
- వర్షం వస్తే చెన్నై, ముంబై పరిస్థితి ఏంటో చూస్తున్నాం
- అలాంటి పరిస్థితి మనకు ఉండొద్దనే హైడ్రాను తీసుకొచ్చాం
- చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదు
- 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకుందాం: సీఎం రేవంత్
- బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం

03

## మిస్ వరల్డ్ పోటీలకు అంతా రెడీ

### రేపటి నుంచే అందగత్తెల పండుగ

- గచ్చిబౌలిలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన హైదరాబాద్
- కొన్ని వారాల పాటు భాగ్యనగరంలో సందడి వాతావరణం
- ఇప్పటి వరకు 109 దేశాల నుంచి కంటెస్టెంట్స్ నగరానికి

వివరాలు 3లో




## వడ్డీ వ్యాపారులపై పోరాటం చేశా

- ప్రజలను చైతన్య పరిచి తిరగబడ్డాం
- యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా రుణసదుపాయం
- మహిళా సంఘాలు తీసుకునే ప్రతిపైసా చెల్లిస్తాం
- మంత్రి సీతక్క ప్రకటన

వివరాలు 3లో





# యుద్ధం!

# హైటెన్షన్

## రాకాసి పాకిస్థాన్ బరితెగింపు

**మహా, నెట్‌వర్క్ :** నరాలు తెగే ఉత్కంఠ. రాకాసి పాకిస్థాన్ ఆపరేషన్ సిందూర్‌తో సతమతమై ఇపుడు భారత్‌పై వరుస దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీ పాకిస్థాన్‌కు చెందిన జెఎఫ్17 యుద్ధ విమానాలను కూల్చివేసింది. అదేవిధంగా 12 అత్యాధునిక డ్రోన్లతోపాటు S400ను ప్రయోగించి గాల్లోనే బ్లాస్ట్ చేశారు. అయితే, జెఎఫ్17 యుద్ధ విమానాలు కూలిపోయినట్లుగా పాక్ కూడా ధృవీకరించింది. అదేవిధంగా పోఖ్రాన్‌లో పాక్ మిస్సైల్‌ను కూడా పేల్చేశారు. ఈ క్రమంలోనే భారత్‌పాక్ సరిహద్దు నగరాల్లో బ్లాక్ అవుట్ ప్రకటించారు. జమ్ము, జైసల్మేర్, జలంధర్, అమృత్‌సర్ ప్రాంతాల్లో ప్రత్యర్థి పాక్ దాడికి పాల్పడకుండా.. పవర్ కట్ చేశారు. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌లోని పలు ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకుని మరిన్ని డ్రోన్ దాడులు జరగొచ్చని హెచ్చరించారు. గురువారం రాత్రి జమ్మూ నగర విమానాశ్రయం సహా పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్లను ప్రయోగించింది. వెంటనే భారత్ దీటుగా స్పందించింది. పాకిస్థాన్ చేస్తున్న దాడులను తిప్పికొట్టింది. పాకిస్థాన్ తన దాడిలో జమ్మూ నగర విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి ఉద్రిక్తతలు పెరుగుతూనే ఉండటంతో జమ్మూ ప్రాంతంలో పూర్తిగా బ్లాక్‌అవుట్‌ను విధించారు. ఆ ప్రాంతమంతా సైరన్‌లు మోగాయి. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో కూడా పూర్తిగా బ్లాక్‌అవుట్ అమలు చేశారు. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌లో కూడా సైరన్ మోగుతోంది. జమ్మూ కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలను పాకిస్థాన్ టార్గెట్ చేస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. గురువారం రాత్రి భారత్ ఎస్400 వైమానిక రక్షణ వ్యవస్థతో ఈ దాడులను గగనతలంలోనే అడ్డుకుంటోంది. భారత భూభాగం వైపు కదులుతున్న వాటిని ఈ వ్యవస్థలు విజయవంతంగా అడ్డగించి ఆపేశాయని ఏఎన్ఐ పేర్కొంది. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌కు ఎలాంటి నష్టం జరగలేదని పేర్కొన్నారు. పాక్ దాడులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూనే సమర్థవంతంగా తిప్పికొడుతున్నామని.. ప్రజలెవరూ భయాందోళను గురికావొద్దని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ఎవరూ బయటకు రావొద్దని భారత ఆర్మీ వెల్లడించింది. అదేవిధంగా జమ్ముపై పాక్ దాడులను తిప్పికొట్టామని.. ఎక్కడా ఎలాంటి నష్టం జరగలేదని భారత రక్షణ శాఖ అధికారికంగా ప్రకటించింది. మరోవైపు పాక్ సైనిక చర్యలను ప్రధాని నరేంద్ర మోడీ నిశితంగా గమనిస్తున్నారు. దాడులపై ఎప్పటికప్పుడు సైనిక అధికారులతో ఆరా తీసున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానితో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ సమావేశం అయ్యారు.

### విమానాశ్రయాల్లో భద్రత కట్టుదిట్టం

రాజస్థాన్ లోని జైసల్మేర్‌లో పాకిస్థాన్ డ్రోన్‌ను భారత సైన్యం కూల్చివేసింది. అమృత్‌సర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేందుకు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సహాయం కోసం 01722741803, 01722749901 నంబర్లలో రెవెన్యూ విపత్తు నిర్వహణ పర్యవేక్షణ కేంద్రాన్ని సంప్రదించవచ్చని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయాలు, విమానాలలో భద్రతను కట్టుదిట్టం చేసింది. విమానాశ్రయాల్లో ప్రయాణికులందరూ ప్రీబోర్డింగ్ చెక్ చేయించుకోవాలని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆదేశించింది. టెర్మినల్‌లలోకి సందర్శకుల ప్రవేశాన్ని నిషేధించారు. అన్ని సీసీటీవీ కెమెరాలు పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని విమానాశ్రయ నిర్వాహకులను ఆదేశించింది.

### హై అలర్ట్

అఖ్నూర్, కిష్త్వార్, సాంబా సెక్టార్‌లో అధికారులు పూర్తిగా విద్యుత్ నిలిపివేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్స్ మోగుతున్నాయి. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరించింది. అయితే జమ్మూతోపాటుగా పఠాన్‌కోట్, ఉధమ్‌పుర్‌లలో దాడులు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. సాంబా జిల్లాలోనూపాక్ రేంజర్లు కాల్పులు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో జైషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్రసంస్థలు ఆత్మాహుతి దాడులకు పాల్పడవచ్చిని నిఘావర్గాలు అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో హైఅలర్ట్ జారీ చేశారు.

## మేం యుద్ధం కోరకోవడం లేదు..

### పాక్ ఆర్మీ కీలక ప్రకటన

తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్ కీలక ప్రకటన చేసింది. రెండు జేఎఫ్ 17 విమానాలు కోల్పోయినట్టు ప్రకటించింది. యుద్ధం చేయడం భావోద్వేగంగా తీవ్రమైన నష్టం కలిగిస్తుందని పాక్ ఆర్మీ అధికారిక ప్రకటన చేసింది. మరోవైపు పాక్ ఆర్మీ జమ్మూతో పాటూ పంజాబ్, రాజస్థాన్ లోని పలు ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డ సంగతి తెలిసిందే. ఓవైపు దాడులు చేస్తూనే మరోవైపు పాక్ యుద్ధం కోరుకోవడం లేదు అంటూ ప్రకటనలు చేయడం ఆశ్చర్యకరం.

## ఐపీఎల్ రద్దు?

భారత్ - పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ -2025 సీజన్‌ను రద్దు చేయాలనే ఆలోచనలో పడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నిన్న అరుణాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల మైదానం వేదికగా జరగాల్సిన ఢిల్లీ-పంజాబ్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌తో పాటు ఇతర దేశాల్లో జరుగుతున్న మ్యాచ్‌లను రద్దు చేశారు. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకటించారు. తక్షణమే ప్రేక్షకులంతా మైదానం వీడి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.

## స్కూల్స్, కాలేజీలకు సెలవు

భారత్, పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో జమ్ము, సాంబా, కథువా, రాజౌరి, పూంచ్ జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బార్మర్, బికనీర్, శ్రీగంగానగర్, జైసల్మేర్ సహా రాజస్థాన్ సరిహద్దు జిల్లాల్లోని పాఠశాలలకు తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు సెలవులు ప్రకటించారు.

## జైషే మహమ్మద్ కమాండర్ అబ్దుల్ రవూఫ్ అజార్ హతం

### ఆపరేషన్ సిందూర్ లో భారత బలగాల దాడిలో మృతి

1999 ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో రవూఫ్ కీలక సూత్రధారి



**మహా:** భారతదేశ చరిత్రలో అత్యంత దారుణమైన విమాన హైజాక్ ఘటనగా నిలిచిపోయిన ఐసీ-814 కేసులో ప్రధాన సూత్రధారి, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ కమాండర్ అబ్దుల్ రవూఫ్ అజార్ హతమయ్యాడు. 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత సాయుధ బలగాలు అత్యంత చాకచక్యంగా నిర్వహించిన దాడుల్లో అతను మరణించినట్లు అత్యున్నత నిఘా వర్గాలు గురువారం ధృవీకరించాయి. ఈ పరిణామం భారత ఉగ్రవాద నిరోధక చర్యల్లో ఒక కీలక మైలురాయిగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ తమ్ముడైన అబ్దుల్ రవూఫ్ అజార్, 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814ను కాందహార్‌కు హైజాక్ చేసిన ఘటనలో కీలక పాత్ర పోషించాడు. అప్పటి నుంచి దశాబ్దాలుగా భారత నిఘా సంస్థల రాడార్‌పై ఉన్న ఇతను, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ జాబితాలో కూడా ఉన్నాడు. ఇతడిని మట్టుబెట్టడం ద్వారా ఉగ్రవాద సంస్థలకు గట్టి హెచ్చరిక పంపినట్లయిందని అధికార వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సాయుధ బలగాలు 'ఆపరేషన్ సిందూర్' ను అత్యంత కచ్చితత్వంతో నిర్వహించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా, జైషే మహమ్మద్‌కు చెందిన అత్యంత కీలకమైన స్థావరంపై జరిపిన దాడిలో అబ్దుల్ రవూఫ్ అజార్ హతమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అతని మరణం పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద నెట్‌వర్క్‌కు, ముఖ్యంగా జైషే మహమ్మద్ సంస్థకు కోలుకోలేని దెబ్బ అని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పాకిస్థాన్‌ను మట్టిలో కలిపేస్తాం

### మేం తల్చుకుంటే ప్రపంచ పటంలో ఉండరు

ఆపరేషన్ సింధూర్‌తోనే ఉగ్రవాదులకు సమాధానం

సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్




(మొదటిపేజీ తరువాయి)

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు. పెహల్గమ్ ఘటనతో తమ ఆడబిడ్డల సింధూరాలను ఉగ్రవాదులు తుడిచారని, వారికి ఆపరేషన్ సింధూర్ తోనే బుద్ధి చెప్పామన్నారు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేందుకు భారత సైన్యం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. వాళ్లకు తప్పకుండా మద్ధతుగా నిలుస్తామన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాలు పద్ధతి మార్చుకోవాలని సీఎం సూచించారు. భారత దేశానికి ముప్ప పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## పాక్ దాడికి యత్నించిన ప్రాంతాలివీ : సోఫియా ఖురేషి

"అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాక్ యత్నించింది. అవంతిపొరా, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, బఠిండా, చండీగఢ్, నల్, ఫలౌడి, ఉత్తర్‌లయ్, బుచ్ ప్రాంతాలపైనా ఎటాక్ చేసేందుకు యత్నించింది. కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది" అని భారత ఆర్మీ తరపున కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.

## కరాచీపోర్టుపై భీకర దాడి

### 1971 తర్వాత మళ్ళీ ఇపుడే

బాంబుల మోతతో పోర్టు విధ్వంసం

ఈ దెబ్బకు అంతా ఖతం



**మహా:** అరేబియా సముద్రంలో భారత యుద్ధ నౌక విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించింది. ఇండియన్ నేవీ దాడులతో కరాచీ ఓడరేవుతో పాటూ నగరం అంతా బాంబుల మోత మోగించింది. రక్షణశాఖ శాఖ సమాచారం ప్రకారం..పాకిస్థాన్ లోని కరాచీ మరియు ఒర్మారా ఓడరేవుల వద్ద విక్రాంత్ అనేక క్షిపణులను ప్రయోగించింది. కరాచీలోని రెండు ప్రధాన ప్రాంతాల్లో దాడులకు పాల్పడగా పోర్ట్ మొత్తం ధ్వంసమైంది. బాంబుల వర్షంతో భయంకర పరిస్థితిని ఎదుర్కొంది. దీంతో ప్రజలు భయాందోళనతో తీరప్రాంతాల నుండి పారిపోతున్నట్టు సమాచారం. కరాచీ, ఒర్మారా పాకిస్థాన్ నేవీకి కీలకమైన స్థావరాలు. వీటిలో సీనియర్ అధికారుల కార్యాలయాలు, యుద్ధ నౌకలు ఉన్నాయి. వీటిని నాశనం చేయడం ద్వారా పాక్ నేవీని చావు దెబ్బ కొట్టింది. పోర్ట్ పై దాడితో అన్ని వైపులా భారత్ మోహరించి ముప్పేట దాడి చేసినట్లయింది.

## మొదలుపెట్టింది పాకిస్థానే

### మేం స్పందిస్తున్నాం అంతే .. పాక్ ఉగ్ర బుద్ధిపై విక్రమ్ మిస్రీ ఫైర్

**ఢిల్లీ, మహా:** పహల్గాం ఉగ్రదాడితో ఏప్రిల్ 22న ఉద్రిక్తతలను పాకిస్తాన్ ఆజ్యం పోసినందువల్లే భారత్ ఇంకా స్పందించాల్సి వస్తోందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. బుధవారం అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాకిస్థాన్ యత్నించిందని ఆయన తెలిపారు. పాకిస్థాన్ దాడులను భారత గగనతల రక్షణ వ్యవస్థ బలంగా తిప్పికొట్టిందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్ నిర్వహించిన ఆపరేషన్‌లో లాహోర్‌లోని గగనతల రక్షణ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆయన పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఈవివరాలను విక్రమ్ మిస్రీ వెల్లడించారు. "పాకిస్తాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్య ప్రచారాలు చేయడం పాకిస్థాన్‌కు అలవాటే. ఆపరేషన్ సిందూర్ అనేది పాక్ దుశ్చర్యకు సమాధానం మాత్రమే. పౌరులను కాపాడుకునే భారత హక్కును ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. అనేక దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. పహల్గాం దాడిపై బదులిచ్చే హక్కు భారత్‌కు ఉంది" అని ఆయన తేల్చి చెప్పారు. "సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. భారత్ 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే ఒప్పందాన్ని రద్దు చేశాం" అని విక్రమ్ మిస్రీ చెప్పారు.

**సరిహద్దుల్లో పాక్ కాల్పులు- 16 మంది పౌరుల మృతి**

"ఆపరేషన్ సిందూర్‌లో పాక్ సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా వాస్తవం కాదు. కొన్ని ప్రార్థనా స్థలాలను పాక్ దుర్వినియోగం చేస్తూ ఉగ్రవాద స్థావరాలుగా మార్చుకుంది. పాకిస్థాన్ మాత్రం సిక్కులు లక్ష్యంగా పూంఛ్ సెక్టార్‌లో గురుద్వారాలపై దాడులు చేస్తోంది. పాకిస్థాన్ బుధవారం రాత్రి గురుద్వారాపై చేసిన దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. భారత సామాన్య



పౌరులపైనా పాకిస్థాన్ సైన్యం దాడులు చేస్తోంది" అని విక్రమ్ మిస్రీ తెలిపారు. "ఎల్‌ఓసీ వెంట పాకిస్తాన్ కవ్వింపు చర్యలు ఏప్రిల్ 22 నుంచి కొనసాగుతున్నాయి. అక్కడ మోర్టార్లు, భారీ ఆయుధాలతో పాక్ ఆర్మీ కాల్పులు జరుపుతోంది. ఈ దాడుల్లో సరిహద్దు గ్రామాలకు చెందిన 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారు" అని ఆయన వివరించారు.

**ఐరాసకు ఆధారాలు ఇచ్చాం**

"తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాకిస్థాన్ చెప్పుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడికి తామే బాధ్యులమని పాక్‌తో లింకులున్న ది రెసిస్టన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) రెండుసార్లు ప్రకటించింది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా ముసుగు సంస్థ. దీనిపై తగిన ఆధారాలను భారత్ ఇప్పటికే ఐరాసకు సమర్పించింది. టీఆర్ఎఫ్ గురించి ఐక్యరాజ్య సమితికి వివరించాం. కేవలం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని చెప్పాం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు అంతా రెడీ

## రేపటి నుంచే అందగత్తెల పండుగ

గచ్చిబౌలిలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం

సర్వాంగ సుందరంగా ముస్తాబైన హైదరాబాద్

కొన్ని వారాల పాటు భాగ్యనగరంలో సందడి వాతావరణం

ఇప్పటి వరకు 109 దేశాల నుంచి కంటెస్టెంట్స్ నగరానికి



**హైదరాబాద్, మహా:** మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీలు హైదరాబాద్‌లో జరుగనుండగా.. ఇందుకు తగ్గట్టు సర్కార్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఏర్పాట్లు తుది దశకు చేరాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా ప్రారంభమవుతున్నాయి. ఎయిర్ పోర్టుతో సహా హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తుంది. ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే 95 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీ దారులు హైదరాబాద్ చేరుకున్నారు. మరికొంత మంది ప్రతినిధులు వివిధ దేశాల నుంచి నేడు కూడా వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు 28 మంది మిస్ వరల్డ్ సంస్థ నుంచి నిర్వహణ ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. గత వారం రోజులుగా వస్తున్న అతిధులు అందరినీ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా స్వాగతం పలుకుతూ వారికి బస ఏర్పాట్లను టూరిజం శాఖ కల్పించింది. విదేశీ ప్రతినిధులు బస చేసిన ట్రిడెంట్ హోటల్ దగ్గర పోలీసులు భారీ భద్రత కల్పించారు.

### దాదాపు నెల రోజుల పాటు..

ఈ మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో భాగంగా ఇప్పటి వరకు 109 దేశాల నుంచి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. రేపటిలోగా మొత్తం పోటీల్లో పాల్గొనే పోటీదారులు నగరానికి చేరుకుంటారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీదారులు తమ దేశాల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పోటీదారులు దాదాపు నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. కాంబోడియా దేశం నుంచి జూలియా ఎలిజిబెత్ కనికా రసేల్, చైనాపీఆర్ లీలూవాంటింగ్, లెబనన్ కు చెందిన నాద కౌసా, గ్రీస్ నుంచి స్టెలియని మిచైలిడు, టునీషియా నుంచి లమిస్ రిడిసి, నార్త్ మాసిడోనియా నుంచి చర్నా అల్ నూర్ నెవ్ జతి, ఎల్ సాల్వడోర్ నుంచి కార్ల సోఫియా ఎస్టుపినియన్ మెండ్జ్, ఉగండా నుంచి నటషా నయొంజి, పనమా నుంచి కార్ల్ ఎస్తేర్ రోడ్రిగుయాజ్ దియాజ్, గుయానా నుంచి ఎస్ట్రెలా డెల్ కార్మెన్ నగుమ మంకు, సెనెగల్ నుంచి మార్నె ఫేమా దియే గయ్, బంగ్లాదేశ్ నుంచి అక్లిమా అతిక అందాల పోటీల్లో పాల్గొనేందుకు గురువారం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# సరిహద్దు రాష్ట్రాల్లో హై అలర్ట్

## రాత్రి విద్యుత్ సరఫరా బంద్.. పాఠశాలలకు సెలవులు.. ఏ క్షణమైనా యుద్ధానికి రెడీ

## పంజాబ్ లో హై టెన్షన్.. జమ్ము, పంజాబ్, రాజస్థాన్ ల అప్రమత్తం

**మహా:** సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా యుద్ధ వాతావరణంలోకి మారడంతో పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, గుజరాత్, పశ్చిమ బెంగాల్, బీహార్ తాజా కఠిన చర్యలు తీసుకున్నాయి. పంజాబ్ పాకిస్తాన్‌కు 532 కి.మీ., రాజస్థాన్ దాదాపు 1,070 కి.మీ., గుజరాత్ దాదాపు 506 కి.మీ సరిహద్దును పంచుకుంటున్నాయి. పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశ్‌తో 2,217 కి.మీ సరిహద్దును కలిగి ఉంది. పంజాబ్‌లో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సిబ్బంది సెలవులు రద్దు చేయగా, ఆరు సరిహద్దు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసిందని అధికారులు గురువారం తెలిపారు. పంజాబ్‌లోని ఆరు సరిహద్దు జిల్లాలైన ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తరణ్ తారణ్‌లలో ఉన్న అన్ని పాఠశాలలను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూసివేయాలని నిర్ణయించారు. గురుదాస్‌పూర్‌లో గురువారం రాత్రి 9 గంటల నుంచి ఎనిమిది గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తూ ప్రకటించామని అధికారులు తెలిపారు. ఏదైనా సైనిక చర్యలు మొదలైతే పంజాబ్ ప్రభుత్వ పాత్ర చాలా కీలకంగా మారుతుంది. సరిహద్దుకు సమీపంలోని అన్ని జిల్లాలను హై అలర్ట్‌లో ఉంచామని పంజాబ్ మంత్రి అమన్ అరోరా తెలిపారు. హర్యానాలో సైతం రాష్ట్ర పోలీసు సిబ్బంది, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వారి సెలవులను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రద్దు చేశారు. అన్ని జిల్లాల సివిల్ సర్జన్లకు పంపిన సమాచారం ప్రకారం, అందరు అధికారులు వారి ప్రస్తుత పోస్టింగ్ ప్రాంతాల్లోనే ఉండాలని, జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. పెరుగుతున్న ఘర్షణల కారణంగా ఢిల్లీ ప్రభుత్వం తన ఉద్యోగులందరి సెలవులను కూడా రద్దు చేసింది. ప్రస్తుత పరిస్థితులను, ఏదైనా అత్యవసర పరిస్థితికి సంసిద్ధతను దృష్టిలో ఉంచుకుని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఢిల్లీ ప్రభుత్వ అధికారి ఎవరికీ సెలవు మంజూరు చేయరని ప్రభుత్వ సేవల విభాగం గురువారం సాయంత్రం ఆలస్యంగా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. పంజాబ్‌తో సరిహద్దు కలిగిన హిమాచల్ ప్రదేశ్‌లో, హమీర్‌పూర్, ఉనా, బిలాస్‌పూర్‌తో సహా సరిహద్దు జిల్లాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బాబా బాలక్‌నాథ్, మా చింతపూర్ణి, మా నైనా దేవి వంటి ప్రసిద్ధ దేవాలయాలు ఈ జిల్లాల్లో ఉన్నందున, పోలీసులు అక్కడ భద్రతా తనిఖీలను ముమ్మరం చేశారని ఒక అధికారి స్పష్టం చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం కూడా అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో మోహరించిన పరిపాలనా, పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేసింది.



### ప్రజలెవరూ బయటతిరగవద్దు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలో హైఅలర్ట్ విధించారు. ఇండియా గేట్ సహా అన్ని ప్రదేశాలను మూసివేశారు. ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచారు. అన్ని ప్రముఖ ప్రదేశాల్లో జనసంచారం నిషేధించారు. ప్రజలెవరూ బయటతిరగవద్దని ఆదేశించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో ఇప్పటికే ఢిల్లీలో ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో.. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఏ అధికారికీ సెలవులు ఇవ్వద్దని స్పష్టం చేసింది.

## పాక్ ప్రధాని ఇంటి సమీపంలో పడిన బాంబు?

### ఆయనను సురక్షిత బంకర్‌లోకి తీసుకెళ్లినట్లు సమాచారం



**మహా:** దాయాది భారత్‌పై డ్రోన్, మిస్సైల్స్‌తో దాడికి తెగబడిన వేళ ఇండియన్ ఆర్మీ పాకిస్థాన్ ధీటైన సమాధానం చెబుతూ.. బాంబుల మోత మోగిస్తోంది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్లామాబాద్‌లోని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నివాసానికి అత్యంత సమీపంలో భారీ పేలుడు సంభవించినట్లుగా తెలుస్తోంది. సుమారు 20 కి.మీ పరిధిలోనే ఊహించని ఘటన జరగడంతో వెంటనే షరీఫ్‌ను ఆయన పర్సనల్ స్టాఫ్ సురక్షిత బంకర్‌లోకి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారిక వర్గాలు ధృవీకరించనున్నాయి. మరోవైపు తెల్లవారే లోపు పాక్‌స్థాన్‌ను కకావికలం చేసేందుకు ఇండియన్ ఆర్మీ సిద్ధం అవుతున్నట్లుగా భారత రక్ష శాఖ వర్గాలు వెల్లడించాయి.

## పెషావర్.. లాహోర్ పై భారత్ ..

### పాకిస్థాన్ ఫ్రాంటియర్ కోర్‌పై బలూచిస్తాన్

**మహా:** బాంబుల వర్షం.. కాల్పుల మోత.. మంటలు.. పొగలు.. రక్తధారలు. కాళరాత్రి. తెల్లారితే ఏం మిగులుతుందోనన్న ఆందోళన నడుమ విజయమో వీర స్వర్గమో తేల్చుకునేలా భీకరయుద్ధం జరుగుతోంది. డ్రోన్స్, మిస్సైల్స్‌తో దాడికి పాల్పడిన పాకిస్థాన్‌పై భారత్ సైనిక చర్యకు పూనుకుంది. ఆ దేశంలోని ప్రధాన నగరాలే లక్ష్యంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. ఈ మేరకు పెషావర్, లాహోర్ నగరాలపై బాంబుల మోత మోగిస్తోంది. ఇక భారత సరిహద్దులోని యూరీలో పాక్ సైన్యం విచక్షణరహితంగా కాల్పులకు పాల్పడుతోంది. దీంతో తీవ్ర భయాందోళకు గురైన స్థానిక ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు బంకర్లలోకి వెళ్తున్నారు. మరోవైపు పాకిస్థాన్‌పై బలూచిస్థాన్ ఆర్మీ దాడికి పాల్పడింది. క్వెట్టా నగరంతో పాటు, పాకిస్థాన్ ఫ్రాంటియర్ కోర్‌పై బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ఎటాక్ చేసింది.

## దండకారణ్యంలో తుపాకుల మోత

- పోలీసులు, మావోలకు మధ్య హోరాహోరీ కాల్పులు
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు పోలీసులు మృతి
- నిఘా సమాచారంతో గాలింపు చేపడుతుండగా ఘటన
- మరో ఎనిమిది మావోయిస్టులను మట్టుబెట్టిన భద్రతా బలగాలు

**ములుగు, మహా:** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం మరోసారి నెత్తురోడింది. మావోయిస్టులు అమర్చిన ల్యాండ్‌మైన్ పేలిన ఘటనలో ముగ్గురు పోలీసులు దుర్మరణం పాలయ్యారు. ములుగు జిల్లా వాజేడు పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ ఉదయం ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనతో సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో భద్రతా దళాలు తెల్లవారుజాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్న క్రమంలో, పోలీసుల రాకను పసిగట్టిన మావోయిస్టులు ఒక్కసారిగా తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది.

### ల్యాండ్‌మైన్ ఉన్న ప్రదేశం..

అప్రమత్తంగా ఉన్న మావోయిస్టులు, వ్యూహాత్మకంగా వ్యవహరించి భద్రతా బలగాలను తాము ముందుగా అమర్చిన ల్యాండ్‌మైన్ ఉన్న ప్రదేశం వైపు మళ్లించినట్లు సమాచారం. బలగాలు నిర్దిష్ట ప్రాంతానికి చేరుకున్న వెంటనే మావోయిస్టులు ల్యాండ్‌మైన్‌ను పేల్చివేశారు. ఈ పేలుడు ధాటికి ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ దాడి మావోయిస్టులు పక్కా ప్రణాళికతోనే చేశారని స్పష్టమవుతోంది. సంఘటన జరిగిన వెంటనే అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశాయి. ఉన్నతాధికారులు కూడా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మృతి చెందిన పోలీసుల వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. ఈ దాడి మావోయిస్టుల కదలికలు, వారి కార్యకలాపాల తీవ్రతను మరోసారి తేటతెల్లం చేసింది. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# వెనక్కి తగ్గేది లేదు

## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

చెరువుల ఆక్రమిస్తే ఎంత పెద్దవారైనా ఉపేక్షించం

అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు

ఎవరేమనుకున్నా అక్రమ కూల్చివేతలు ఆగవు

వర్షం వస్తే చెన్నై, ముంబై పరిస్థితి ఏంటో చూస్తున్నాం

అలాంటి పరిస్థితి మనకు ఉండొద్దనే హైడ్రాను తీసుకొచ్చాం

చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదు

450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకుందాం: సీఎం రేవంత్

బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను రూపొందించింది. దీనికి సీనియర్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. హైడ్రా ఏర్పాటు నుంచి కబ్జాదారులు వణికిపోగా.. ఏర్పాటు మరుసటి రోజు నుంచే తన పనిని ప్రారంభించింది. ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ వస్తోంది. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకేతీరుగా చూస్తే.. తన పని తాను చేసుకుపోతోంది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలతో పాటు ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా హైడ్రా పనిచేస్తోంది. తాజాగా గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. హైడ్రా అంటే కొందరికి కడుపు మంట విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని, ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

### వెనక్కి మాత్రం తగ్గేది లేదు..

ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోందని, ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

### ఫోర్జరీ చేసే వారిపై చర్యలు..

అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మాది పేదల ప్రభుత్వం

## దొరల కోసమో, పాలకుల కోసం పనిచేయం

ఎన్ని అప్పులున్నా పథకాలు అమలు చేస్తాం

బీఆర్ఎస్ గాలికొదిలేసిన వైద్య రంగాన్ని గాడిలో పెడుతున్నాం

కేసీఆర్.. ఫాంహౌస్‌లో పడుకుని ప్రేలాపనలా?: డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాం: పొంగులేటి

ఖమ్మానికి మరో మణిహారం: మంత్రి తుమ్మల



**ఖమ్మం, మహా:** ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని భట్టి చెప్పారు. అంతేగానీ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సీఎం చెప్పారని గుర్తు చేశారు. దానిని బీఆర్ఎస్, బీజేపీ నేతలు సిలువలు పలువులు చేసి మాట్లాడుతున్నారన్నారు. రూ. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేదన్నారు.

## ప్రభుత్వం క్లియర్ చేస్తోంది..

ఎన్ని అప్పులున్నా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని భట్టి అన్నారు. ఈ ప్రభుత్వం దొరల కోసమో, పాలకుల కోసమో పనిచేసే ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యరంగానికి రూ.5950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో 11482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 90లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చిన వైద్యం అందించామన్నారు. గత ప్రభుత్వం గాలికొదిలేసిన వైద్య రంగాన్ని గాడిలో పెడుతున్నామని భట్టి అన్నారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులను తమ ప్రభుత్వం క్లియర్ చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటేడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి అండగా నిలిచి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు.

# వడ్డీ వ్యాపారులపై పోరాటం చేశా

## ప్రజలను చైతన్య పరిచి తిరగబడ్డాం

- యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా రుణసదుపాయం
- మహిళా సంఘాలు తీసుకునే ప్రతిపైసా చెల్లిస్తాం
- మంత్రి సీతక్క ప్రకటన

**హైదరాబాద్, మహా:**

మహిళా సంఘాల తరపున తాము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నామని, మహిళా సంఘాలు తీసుకునే ప్రతి పైసాను చెల్లిస్తామని మంత్రి సీతక్క భరోసా కల్పించారు. తాను విప్లవ సంఘంలో పని చేసినప్పుడు మా మొదటి పోరాటం వడ్డీ వ్యాపారుల మీదే చేశామని తెలిపారు. బారువడ్డీ చక్ర వడ్డీలతో ప్రజలను పీడిస్తుంటే ప్రజలను చైతన్యపరిచి తిరగబడ్డామని వెల్లడించారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక ఎస్టీలు భూములు రాసి ఇచ్చేవారని, ఏజెన్సీ ఏరియాలో వడ్డీల భరించలేక ఎంతోమంది రైతులు భూములు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో గురువారం సెర్ప్ వార్షిక యాక్షన్ ప్లాన్ 202526 కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత సమాచార దీపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణసదుపాయం కల్పించేందుకు బ్యాంకర్ల సహకారం ఉండాలన్నారు. మహిళా ఆర్థిక సాధికారతకు ఆలంబనగా నిలుస్తున్న సెర్ప్ బ్యాంకు లింకేజీ వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతేడాది మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రుణ సదుపాయం కల్పించామన్నారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే అదనంగా గతేడాది రూ. 5 వేల కోట్ల రుణాలను ఇప్పించామని స్పష్టం చేశారు. ఇది మహిళా సంఘాల చరిత్రలో రికార్డు అన్నారు. 98.5శాతం లోన్లను రీపే చేసి రికార్డు సృష్టించాయన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలు స్వయం ఉపాధి స్థాయి నుంచి సంపద సృష్టించే స్థాయికి ఎదిగాయని, పదిమందికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా, అందరినీ కోటీశ్వరులుగా చేసే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు, బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాలకు అండగా నిలవాలన్నారు. అప్పుడే సమాజ అభివృద్ధి సాధ్య పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

EDITORIAL సంపాదకీయం

# బలూచిస్థాన్ కొత్త దేశంగా అవతరిస్తుందా?

భారత్‌ను అస్థిరపరిచేందుకు నిత్యం కుట్రలు పన్నుతూ.. కశ్మీర్‌ను అగ్ని గుండంలా మార్చిన పాకిస్థాన్.. ఇప్పుడు వేర్పాటువాదం దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూస్తోంది. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు, మరోవైపు ఉగ్రవాదం.. ఇంకోవైపు వేర్పాటువాదంతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అంతర్జాతీయంగా పరిస్థితులు కలిసొచ్చి బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ పోరాటం గనుక సఫలమైన పక్షంలో.. ప్రపంచ పటంలో ఓ కొత్త దేశం ఏర్పాటు కానుంది. అంతే కాదు.. దాని ప్రభావంతో పాకిస్థాన్ ఉనికిలో లేకుండా పోయే ప్రమాదం ఉంది. బారత్ తో పెట్టుకుని షేకవుతున్న పాకిస్థాన్ కు మరోవైపు బలూచిస్థాన్ ఆర్మీ కూడా భయపెడుతోంది. ఓ వైపు భారత్ దాడులు.. మరోవైపు బిఎల్ ఏ దాడులతో పాక్ ఆర్మీ తలపట్టుకుంది. ఇదే అదునుగా బలూచిస్థాన్ ను వేరు చేసేయమని భారతీయులు కూడా కోరుకుంటున్నారు. మతం ఆధారంగా ఏర్పాటైన పాకిస్థాన్‌కు.. తోటి ఇస్లామిక్ దేశాలన్నింటికీ పెద్దన్న పాత్ర పోషించాలనే ఉబలాటం మొదటి నుంచీ ఉంది. ఇస్లామిక్ దేశాలు తమతో కలిసి వస్తే.. అటు చైనా అండ, ఇటు ఇస్లామిక్ దేశాల సపోర్ట్‌తో భారత్‌ను ముక్కలు చెక్కలు చేయాలని.. ఎప్పటికైనా దక్షిణాసియాలో తిరుగులేని శక్తిగా ఎదగాలని పాకిస్థాన్ పాలకులు కలలుకన్నది. అయితే వాస్తవ పరిస్థితి దీనికి విరుద్ధంగా జరిగింది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగింది. మరోవైపు పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నమైంది. అప్పుల కోసం చైనా, సౌదీ అరేబియా లాంటి దేశాలతోపాటు.. ఐఎంఎఫ్ లాంటి సంస్థల వైపు దీనంగా చూడాల్సిన దుస్థితిలో పాకిస్థాన్ ఉందనేది కాదనలేని వాస్తవం. భారత్‌ను అస్థిరపరిచేందుకు ఉగ్రవాదాన్ని ఎగదోసి.. భూతల స్వర్గం లాంటి కశ్మీరాన్ని భూతాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చే ప్రయత్నం చేసిన రక్తపిశాచి పాకిస్థాన్‌కు సొంత ప్రాంతంలోనే చుక్కలు కనబడుతున్నాయి. కశ్మీర్‌ను సొంతం చేసుకోవడానికి పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. కశ్మీర్ కోసం కుటిల ప్రయత్నాలు చేస్తున్న పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ ప్రాంత వాసులు స్వదేశంలోనే వేర్పాటువాదం దెబ్బేంటో రుచి చూపిస్తున్నారు. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసి పాకిస్థాన్ పాలకులకు తన సత్తా ఏంటో చూపెట్టింది. తాజాగా 16మంది పాక్ ఆర్మీని లేసేపింది. భారత్ పాక్ పై బాంబుల వర్షం కురిపిస్తుంటే అక్కడి ప్రజలు డ్యాన్సులు చేస్తూ సంబురాలు చేసుకుంటున్నారు. విస్తీర్ణం పరంగా చూస్తే.. బలూచిస్థాన్ ప్రాంతం పాకిస్థాన్ భూభాగంలో 44 శాతం ఉంటుంది. అంటే దాదాపు సగం. ఈ ప్రాంతంలో సహజ వాయువు, బొగ్గు, ఖనిజ సంపద పుష్కలంగా ఉన్నాయి. చైనా డెవలప్ చేసిన గద్వార్ ఓడరేవు ఈ ప్రాంతంలోనే ఉంది. అయితే చైనా చేపట్టిన ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంత వాసులకు ఒరిగిందేం లేదు. పాకిస్థాన్‌లోని పంజాబ్ లాంటి ఇతర ప్రాంతాల వాళ్లే లబ్ధి పొందారు. బలూచ్ వాసులపై పాక్ సైన్యం అకృత్యాలకు కొదవేం లేదు. అందుకే బలూచిస్థాన్ వాసులు కూడా వెనక్కి తగ్గకుండా పోరాటం చేస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి బలూచ్ మలిదశ పోరాటం మొదలైంది.




### బలూచ్ విడిపోతే పాక్ నామమాత్రమే

పరిస్థితులు అనుకూలించి.. బయటి నుంచి సహాయం అంది.. బలూచిస్థాన్ గనుక స్వాతంత్ర్యం సంపాదించుకుంటే అది పాకిస్థాన్ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుంది. బలూచిస్థాన్ విడిపోతే.. విస్తీర్ణం పరంగా అతి పెద్ద భూభాగాన్ని మాత్రమే కాకుండా.. సహజ వనరులపై ఆధిపత్యాన్ని సైతం పాకిస్థాన్ కోల్పోతుంది. అదే సమయంలో పీఓకే తిరిగి భారత్‌లో అంతర్భాగం కావచ్చు. పాకిస్థాన్ తీర ప్రాంతం కూడా తగ్గిపోతుంది. అప్పుడు ప్రపంచ పటంలో పాకిస్థాన్ మ్యాప్ చిన్నగా మారిపోవడమే కాదు.. ప్రపంచ రాజకీయాల్లో పాకిస్థాన్ పాత్ర అంతకంటే చిన్నది అవుతుంది. అంతర్గత కుమ్ములాటలు, ఉగ్రవాదుల దెబ్బతో అసలు పాకిస్థాన్ అనే దేశమే కనుమరుగయ్యే పరిస్థితి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. పాకిస్థాన్‌లోని పష్తూన్ తెగ సైతం అదును కోసం ఎదురు చూస్తోంది. అయితే బలూచిస్థాన్ స్వాతంత్ర్యం సంపాదించుకోవడం అంత తేలికైన వ్యవహారం కాదు. బలూచిస్థాన్ పోరాటానికి అంతర్జాతీయంగానూ పరిస్థితులు కూడా కలిసి రావాలి. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం పొందితే అది గొప్ప విశేషమే అవుతుంది. అది దక్షిణాసియాలో కొత్త మలుపులకు కారణం అవుతుంది. భారత్ ప్రజలు నాడు ఇందిర బంగ్లాదేశ్ ను విడగొట్టినట్లు ఇపుడు బలూచిస్థాన్ ను విడగొట్టాలని కోరుకుంటున్నారు. మరోవైపు భారత్ ఆర్మీ పహల్గాంకు ప్రతీకారంగా పట్టపగలే పాకిస్థాన్ కు చుక్కలు చూపిస్తోంది.

# మొగలులకు చుక్కలు చూపిన మహా రాణాప్రతాప్

## (మే 9, మహారాణా ప్రతాప్ జయంతి)



మహారాణాప్రతాప్ రాజస్తాన్‌లోని చిత్తోడ్‌లో క్రీ.శ.1540 మే 9వ తేదీన జన్మించాడు. సిసోడియా వంశానికి చెందిన మహారాణా ఉదయ్‌సింగ్ రాణాప్రతాపుని తండ్రి. తల్లి రాణి జయవంత్ బాయి. క్రీ.శ.1572లో మేవారు రాజుగా అభిషిక్తుడైన మహారాణా ప్రతాప్‌సింగ్ మాతృభూమి రక్షణకై నడుంబిగించాడు. అక్బర్ పాదుషాను ఎదిరించడానికి శక్తివంతమైన సైన్యాన్ని తీర్చిదిద్దాడు. ఆరావళి పర్వత ప్రాంతాల్లో నివసించే భిల్లు యువకులను సమీకరించి వారిలో స్వాతంత్ర్య పిపాస రగిలించి ధైర్య సాహసాలుగల సైనికులుగా తీర్చిదిద్దాడు. మాతృభూమి కోసం ప్రాణాలు సైతం అర్పించే అరవీర భయంకరులైన సైనికులు మహా రాణాప్రతాప్ సైన్యంలో ఉండేవారు. ప్రపంచంలోని చిన్న దేశాలలో వియత్నాం ఒకటి. విచిత్రంగా ప్రపంచంలోనే అత్యంత బలశాలి అయిన అమెరికా మెడలు వంచింది ఈ చిన్ని దేశం. ఈ రెండు దేశాల నడుమ కనీసం 20 సంవత్సరాలు సాగిన యుద్ధంలో ఆఖరికి అమెరికాని ఓడించింది వియత్నాం. అమెరికా మీద విజయం తరువాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి మీకు ఎవరు స్ఫూర్తినిచ్చారు అని అడిగారు.అన్ని దేశాలలోకెల్ల అత్యంత శక్తివంతం అయిన అమెరికాని ఓడించడానికి నేను మహామహుడు, శ్రేష్టుడు అయిన గొప్ప దేశభక్తిగల ఒక భారతీయ రాజు చరిత్రను చదివాను.అతని వీరోచితగాథల నుండి, అతని జీవితం నుండి ప్రేరణ పొంది యుద్ధనీతి ,ఇతరత్రా ప్రయోగాలతో మేము యుద్ధంలో గెలిచాము. అతడే___రాజస్తాన్లోని మేవాడ్ మహారాజు రాణా ప్రతాప్ సింహ్ అని తెలిపారు.

### శౌర్య పరాక్రమాలకు ప్రతీక హల్దీ ఘాట్ యుద్ధం

క్రీ.శ.1576 జరిగిన హల్దీఘాట్ పోరాటం రాజపుత్రుల శౌర్య ప్రతాపాలకు సాక్షిగా నిలిచింది.1576, జూన్ 18 న అక్బర్ సైన్యానికి రాణాప్రతాప్‌కి యుద్ధం జరిగింది. మూడు వేల అశ్విక దళం, నాలుగు వందల మంది భిల్లులు మాత్రమే. అక్బర్ ప్రతినిధిగా వచ్చిన మాన్‌సింగ్ దగ్గర ఐదు వేల అశ్విక దళం, ఇతర దళాలన్నీ కలిపి పదివేల సైన్యం ఉంది. మొఘలులు సైన్యంతో మేవార్ రాజ్యం మీద దండెత్తుతున్న విషయాన్ని అడవుల్లో నివసించే ఆదివాసీ భిల్లులు గమనించి రాణాప్రతాప్‌కి చేరవేశారు. దాంతో మొఘల్ సైన్యం నగరంలోకి ప్రవేశించడానికి ముందే హల్దీఘాట్ దగ్గరే ఎదుర్కొంది మేవార్ సైన్యం. ఆ యుద్ధంలో మేవార్ సైన్యం వీరోచితంగా పోరాడింది. మాన్‌సింగ్ ఏనుగు మీద ఉన్నాడు. రాణాప్రతాప్ గుర్రానికి ఏనుగు తొండం ధరింపచేసి ఏనుగు అనే భ్రమ కల్పించారు. ఎదురుగా ఉన్నది గుర్రం అని తెలిస్తే ప్రత్యర్థి గుర్రం వేగాన్ని అంచనా వేయగలుగుతాడు. ఏనుగు అని భ్రమపడితే ఏనుగు మందగమనాన్నే ఊహిస్తాడు. ఆ రణనీతిని ప్రదర్శించాడు రాణాప్రతాప్. ఆ యుద్ధంలో మొఘలులు మేవార్ రాజధాని నగరం ఉదయ్‌పూర్‌లో అడుగు పెట్టనేలేదు. రాణాప్రతాప్‌ను బంధీని చేయలేదు. మేవార్ రాజ్యంలో మొఘలుల పాలనకు బీజం పడనేలేదు. మొఘలు సైన్యం హల్దీఘాట్ నుంచే వెనుదిరిగి వెళ్లిపోయింది. రాజపుత్రుల విజయాన్ని, మొఘలుల పరాజయాన్ని జీర్ణించుకోలేని కొందరు చరిత్ర కారులు ఈ యుద్ధాన్ని అసంపూర్తిగా ఆగిపోయిన యుద్ధంగా వర్ణించారు. రాజ్యపాలన రాణా ప్రతాప్ చేతిలోనే ఉన్నప్పుడు అది రాణాప్రతాప్ గెలుపు కాకుండా మరేమవుతుందనేది ఆ తర్వాత చరిత్రను అధ్యయనం చేసిన కొత్త తరం చరిత్రకారుల వాదన. ఆ యుద్ధం తర్వాత కూడా అక్బర్ మళ్లీ మేవార్ మీద ఎప్పుడు దాడి చేయాలా అని వ్యూహాలు పన్నుతూనే గడిపినట్లు అక్బర్ కోర్టులోని అబుల్ ఫజల్ వంటి వారి రచనలు చెప్తున్నాయి. హల్దీఘాట్ యుద్ధం రాణాప్రతాప్‌ను వీరుడిగా నిలబెట్టింది. అయితే ఆ యుద్ధం చేసిన గాయం అతడిని చివరివరకు ఇబ్బంది పెట్టిందని, చేతక్ మరణం అతడిని మానసికంగా బాగా కుంగదీసిందని చెబుతారు మేవార్ ప్రజలు. హల్దీఘాట్ పోరాటం తరువాత కూడా రాణాప్రతాప్ అక్బర్ సైన్యంతో అనేక యుద్ధాలు చేశాడు. సుమారు 25 సంవత్సరాలపాటు రాణాప్రతాప్ మొగలు సైన్యంతో పోరాడాడు. కుటుంబంతో సురక్షితమైన సింధూఘాటికి బయలుదేరాడు. దారిలో గతంలో మేవారు మంత్రిగా పనిచేసిన భామాషా ఎదురై తన సర్వసంపదను రాణాప్రతాప్ పరంచేసి తిరిగి సైన్యాన్ని పునర్నిర్మించమని కోరాడు. కొత్త ఉత్సాహంతో రాణాప్రతాప్ తిరిగి అనేక కోటలను స్వాధీనం చేసుకున్నాడు.

### సింహబలుడు

మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న రాంప్రసాద్ అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్‌తోపాటు అతడి ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘులకు చెందిన 13 ఏనుగులని హతమార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగులమీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి పీర్ ప్రసాద్ అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టుకోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేకపోయాను మహారాణాను ఎలా వంచగలుగుతానని అన్నాడట.మహారాణా ప్రతాప్‌ను అక్బర్ వేనోళ్ళ కీర్తించారు.క్రీ.శ.1597వ సంవత్సరం జనవరి 17న రాణా ప్రతాప్ అస్తమించాడు. ప్రాతఃస్మరణీయుడైన మహారాణా ప్రతాపసింహుడు దేశం, ధర్మం, సంస్కృతి, స్వాతంత్ర్యం కోసం పోరాడి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచాడు. నిజమైన వీరునిగా వీరస్వర్గం అలంకరించాడు.



- పిన్నింటి బాలాజీ రావు
భౌతికరసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు
9866776286



# బుద్ధి లేని పాక్ ప్రధాని

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఏం మాట్లాడుతున్నారో అయనకే తెలియాలి. భారత్ చేసిన దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పడం అతని కుత్సిత బుద్ధికి అద్దంపడుతోంది. భారత్ తప్పు చేసింది అని పాక్ ప్రధాని మాట్లాడటం నీచాతి నీచం. ఉగ్రదాడుల్లో ప్రత్యక్షంగా పాక్ హస్తం ఉండటం, భారత్ ప్రతీకార చర్యలు తీసుకుని పాక్ ను కోలుకోలేని దెబ్బ తీసింది. అయినా పాక్ ప్రధానికి బుద్ధి రాలేదు. పైగా క్షిపణి దాడులకు వెరవం అని మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నాడు. మేము భారత్ తో పోరాడుతాం అని చెప్పడం, మా సార్వభౌమాధికారం ను కాపాడు కుంటామని, పోరాటం మాకు తెలుసని చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ సైనికులు పాక్ పౌరులకు నష్టం కలుగకుండా ఉగ్ర స్థావరాలు కూల్చి వేయడం అందరిని సంతోష పరచింది. మా టార్గెట్ ఉగ్రవాదులే కాని పాక్ పౌరులు కాదు అని భారత్ ప్రకటించడం పలువురి ప్రశంసలు అందుకుంది. పాక్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ మాట్లాడుతూ భారత్ తన ఆపరేషన్ ను నిలిపితే చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కనీసం పాక్ రక్షణ మంత్రికి ఉన్న జ్ఞానం కూడ షరీఫ్ కు లేకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ చేపట్టిన ఈ కార్యక్రమమునకు అనేక భారత పౌరులు స్పందించారు. పాక్ ను నలిపేయాల్సిందే అని ముక్త కంఠం తో నినదించారు. ఆ స్ఫూర్తితోనే భారత్ రెట్టించిన ఉత్సహం తో పాక్ లోని ఉగ్ర స్థావరాలను పసి గట్టి నిముషాల వ్యవధిలోనే వాటిని నేల మట్టం చేసింది. ఈ దాడిలో జై షే మహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజర్ కు కోలుకోలేని దెబ్బ. అతని కుటుంబం లో దాదాపు 14 మంది మరణించడం తో అతనికి పిచ్చి పట్టినట్లు అయింది. అనవసరంగా భారత్ పర్యాటకులను పొట్టన బెట్టుకున్నానని మదన పడి ఉండొచ్చు. పర్యాటకులలోని మహిళలను వారి భర్తల ముందే చంపటం హేయం. కుటుంబం లోని తన వారిని కోల్పోయిన అతనిలో ఏ మాత్రం కనికరం కనపడలేదు. నేను కూడా చనిపోయి ఉంటే మేలు అనే అతను అన్నాడు. అంటే భారత్ తనను వదలదు అని అతను తెలుసుకున్నట్లు ఉన్నాడు. భారత్ లో మసూద్ అజర్ 2001 లో భారత పార్లమెంట్ పై దాడి, 2006లో ముంబై దాడులు, 2016 లో పఠాన్ కోట్ దాడులు మరియు 2019 లో పుల్వామా దాడులలో ప్రధాన సూత్ర దారి. అతనిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కూడా అంతర్జాతీయ ఉగ్రవాది గా ప్రకటించింది. అతని ఆగడాలను పాక్ వెనకేసుకుని రావటం పెద్ద తప్పు. ఉగ్ర వాద చర్యలు అతనికి వెన్నతో పెట్టిన విద్య. భారత్ పలు మార్లు పాక్ లో అతను ఉన్నాడు అని చెప్పినా పాక్ ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే భారత్, పాక్ లోని అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి హతం చేసింది. పాక్ లోనే అతను ఉన్నాడు అనే దానికి నిదర్శనం తన కుటుంబ సభ్యులు కోల్పోయినప్పుడు అతను అన్న మాటలే. అంటే అతను పాక్ లోనే తల దాచుకున్నాడు అని తేట తెల్ల మవుతోంది. ఉగ్ర చర్యలతో నష్టపోయిన ఇజ్రాయెల్, పూర్తిగా భారత్ పక్షనా నిలబడింది. ఎందుకంటే హమాస్ ఒక ఉగ్ర సంస్థ. హమాస్ దాడిలో ఇజ్రాయెల్ ఎంతో నష్టపోయింది. ఇప్పటికీ హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం జరుగుతూనే ఉంది. హమాస్ ను పూర్తిగా నిర్మూలనే మా లక్ష్యం అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఉగ్ర దాడులు చూసి ఇజ్రాయెల్, భారత్ కు మద్దతు ఇచ్చింది. మిగతా దేశాలు సంయమనం పాటించాలి అని కోరుతున్న ఇజ్రాయెల్ మాత్రం భారత్ వెన్నంటి ఉంది. మేము ఉగ్ర వాద దాడులు సహించం అని ఇజ్రాయెల్ ప్రధాని నేత న్యాహు చెప్పడం గమనార్హం. సంయమనం పాటించడానికి ఒక హద్దు ఉంటుంది. కాని పహల్గాం దాడి మాత్రం ఎవ్వరూ సహించలేనిది. పాక్ పై దాడి చేయాలి, దానిని నిర్వీర్యం చేయాలి, కోలుకోలేని దెబ్బ తీయాలి. భారత్ అంటే ఏమిటో పాక్ కు తగిన శాస్తి చేయాలి అని భారత పౌరులు, వివిధ రాజకీయ పక్షాలు సామాన్య పౌరులు పూర్తిగా భారత్ కు మద్దతు ఇవ్వడం తో ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం ప్రకటించి, పాక్ ను అతలా కుతలం చేసింది. జరిగిన దానికి క్షమాపణ చెప్పక పాక్ ప్రధాని ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పడం అతని అవివేకం. భారత్ దాడిలో పాక్ పౌరులు చనిపోలేదు. కాని పాక్ విచక్షణ కోల్పోయి కాశ్మీర్ సరిహద్దు గ్రామాలలో ఫిరంగి గుళ్ళు కురిపించి భారత్ పౌరులపై దాడి చేసింది. ఈ దాడిలో 14 మంది మృతి చెందడం, పలువురికి గాయాలు కావటం తో ఐక్యరాజ్య సమితి అక్షేపించింది. భారత్ ఉగ్ర శిబిరాల పై దాడి చెస్తే, బుద్ధి, జ్ఞానం లోపించిన పాక్ భారత పౌరుల మీద దాడి చేయడం ఆదేశ స్థాయి ని తెలుపుతోంది. భారత్ ప్రశంసలు అందుకుంటే, పాక్ అపప్రద మూటగట్టుకుంది. కనీసం పాక్ పాలకులకు కూడా ఇంగితజ్ఞానం లోపించడం వారి నియంత చర్యలకు అద్దం పడుతోంది.

- కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# పేదలకు ఇంటి స్థలాలు దక్కేవరకు పోరాడుతాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ

### రావి నారాయణరెడ్డి గుడిసె బాధితులను పరామర్శ



**అబ్దుల్లాపూర్ మెట్,మహా:** పేదలకు ఇంటి స్థలాలు దక్కేవరకు పోరాడుతామని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీలో గుడిసె బాధితులను గురువారం సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలసి పరామర్శించారు. నారాయణ వినతి మేరకు విజయవాడ పాపులర్ షూ మార్ట్ యాజమాన్యం నిరాశ్రయ పేదలకు కనీస అవసరాల కోసం దుప్పట్లు టవల్స్, బకెట్లు అందజేశారు. సంఘటన స్థలాన్ని సందర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ...పేదలకు ఇంటి స్థలాలు దక్కేవరకు పోరాడుతామన్నారు. ప్రమాదం జరిగి 15 రోజులు కావస్తున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం బాధితులను పరామర్శించక పోవడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక లక్ష రూపాయలు అయినా ఇవ్వాలన్నారు. అందాల పోటీలో నిమగ్నమైన రేవంత్ సర్కార్ ఒక్కసారైనా నష్టపోయిన పేదల వైపు చూడాలని డిమాండ్ చేశారు.అందాల భామలు ఓట్లు వేయరని... నిరుపేదలేనని గుర్తు చేశారు.గుడిసెలను కాల్చిన ఆగంతకులపై చర్యలు తీసుకోవాలన్నారు. భూస్వాములు కబ్జాదాలు ఎన్ని కుట్రలు చేసినా.. సిపిఐ పార్టీ పేదల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారి, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముత్యాల యాదిరెడ్డి, పానుగంటి పర్వతాలు, పల్లె నర్సింహా, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలు...

## మండుతున్న ఎండలు

- ఉదయం నుంచే భానుడిప్రతాపం
- పెరిగిన ఉష్ణోగ్రతలు
- బెంబేలెత్తుతున్న జనం
- మరింత పెరుగుతాయంటున్న వాతావరణ శాఖ
- శీతల పానీయాలతో యువతకు ఉపాధి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భానుడు నిప్పులు కక్కుతున్నాడు. ఓ వైపు భగభగలు.. మరో వైపు వడ గాల్పులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే వేడి తీవ్రత కనిపిస్తోంది. బయటికెళ్తే నెత్తిపైన కుంపటి పెట్టినట్లే మండిపోతున్నది. ఇక రాత్రుళ్లు ఉక్కబోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇల్లు దాటి బయటకు రావాలంటే జనాలు జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల సమయంలో ప్రయాణాలు రద్దు చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు పట్టపగలే చుక్కలు చూడటం అంటే ఇదేనేమో బహుశా. మండుతున్న ఎండలకు జనం చుక్కలు చూస్తున్నారు. బయటికి రావలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం సూర్యోదయం నుంచే సూర్యుడు విశ్వరూపం ప్రదర్శిస్తుండటంతో వేడిమికి తాళలేక ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఇలా ఉంటే.. ముందు ముందు ఎండలు ఎలా ఉండయోబోతున్నాయని భయపడుతున్నారు. ముదిరిన ఎండల మూలంగా శీతల పానీయాల కేంద్రాల కొనుగోలు దారులతో కళకళ లాడుతున్నాయి. కూలర్లు, ఏసీ మరమ్మతులు బిజీబిజీగా మారాయి.

**జాగ్రత సుమీ.. డాక్టర్**

ఎండలు ముదురుతుండడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతు న్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా బయట తిరిగే ఉద్యోగులు, మార్కెటింగ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్లు అప్రమత్తంగా లేకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఎండ నుంచి రక్షణతోపాటు రోగ నిరోధక శక్తి తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండలో ఎక్కువగా తిరగడం.. పనిచేయడంద్వారా శరీరంలో ఉన్న లవణాల శాతం తగ్గిపోతుందని, నీరసంగా, బలహీనంగా మారుతారని అంటున్నారు. వేసవి కాలం ప్రారంభంలో ఎండలు తీవ్రత పెర గడం వలన సీజనల్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. ప్రతియేటా నిరుద్యోగులు ఉపాధి కోసం చిరు వ్యాపారులైన కొబ్బరి బొండాలు, జ్యూస్, లస్సీ, చెరుకు విక్రయాలు, శీతల పానీయాల విక్రయాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. తోపుడు బండ్లు, ఫుట్ పాత్ పై చిన్న చిన్న హోటలను ఏర్పాటు చేసు కుని విక్రయాలు సాగిస్తున్నారు.

**సామాన్యుని దృష్టి కూలర్ల వైపే..**

రోజు రోజుకు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడి అధికంగా ఉంటుండగా.. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపటం లేదు. ఇళ్లల్లోని ఫ్యాన్ గాలి సైతం వేడిగా వస్తున్న క్రమంలో అందరి దృష్టి కూలర్ల వైపు పడింది. ఎండ వేడిమి నుంచి రక్షణ పొందేందుకు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్న పరిస్థితులుండగా.. ఇంట్లో నైనా కూల్ కూల్ గా ఉండాలని భావిస్తున్నారు. ఏసీల కొనుగోలుపై అయిష్టత ఉన్న వారు కూలర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో సమ్మర్ లో ఇంట్లో ఉన్నంత సేపయినా చల్లగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యత

## రాచకొండ సీపీ సుధీర్ బాబు

### మహిళలను వేదితున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

### నెల రోజుల్లో 188 మంది ఈవ్ టీజర్లపై కేసులు



**ఎల్బీనగర్,మహా:** మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని, వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, పోకిరీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ సీపీ క్యాంపు ఆఫీసులో ఈవ్ టీజర్లకు కుటుంబ సభ్యుల సమక్షంలో షీటీమ్ పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని,మహిళలను వేధించేవారిని సాక్ష్యాధారాలతో తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు, కొందరిపై కేసులు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు చెప్పారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీటీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలు, యువతులను వేధిస్తున్న 188 (మేజర్స్132 , మైనర్స్56) మందిని షీ టీమ్ పోలీసులు పట్టుకున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30 తేదీ వరకు 225 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో ఫోన్ల ద్వారా వేధించినవి 26, సోషల్ మీడియా ద్వారా వేధించినవి 77, నేరుగా వేధించినవి - 122 ఉన్నట్లు తెలిపారు. వీటిలో 14 క్రిమినల్ కేసులు, 92 పెట్టి కేసులు నమోదు చేసి, 90 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషారాణి తెలిపారు. మెట్రోరైల్ లో డెకాయ్ఆపరేషన్స్ చేసిన షీ టీమ్ పోలీసులు మహిళా కంపార్ట్మెంట్ లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న 9 మంది పురుషులకు జరిమానా విధించామన్నారు. వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇన్స్పెక్టర్లు ఎం.ముని, జె.హనుమంతు, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్సై రాజు, షీ టీమ్ సిబ్బంది, కౌన్సిలర్ల పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్

**హన్మకొండ, మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 30 వ డివిజన్ పరిధిలోని కాకతీయ జువలాజికల్ పార్క్ లోపల రూ. కోటి రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణంతో పాటు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసిన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ జూ పార్క్ సందర్శన కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుడదని ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించమని అన్నారు. వర్షాకాలం నాటికి పనులను పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో జూ పార్క్ అభివృద్ధి మరియు మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే సర్వేయర్

### లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు .. ఈ నెల 17వరకు మీ సేవా కేంద్రాల్లో స్వీకరణ

### ఇంటర్ మ్యాక్స్ బీటెక్ సివిల్ వరకు అర్హత.. 50 పని దినాల్లో శిక్షణ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**

భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి (భూ హక్కుల రికార్డు) చట్టం2025 ను ఏప్రిల్ 14న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ పరిపాలనకు, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహాయంగా, రాష్ట్రంలోని దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోందని, లైసెన్సుడు సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) దరఖాస్తులను ఆహ్వానించిందని, ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని మీసేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మీసేవా కేంద్రాల్లోనే ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ లో గణితంతో 60% మార్కులు సాధించిన వారు, ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో జూన్ 26 నుంచి జూలై 26 వరకు వరకు 50 పని దినాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని, ఇందుకు ఓసీ అభ్యర్థులు రూ.10 వేలు, బీసీ అభ్యర్థులు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్య ర్థులు రూ.2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.



# భారత సైన్యానికి సెల్యూట్..!

## కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభినందన

**షాద్ నగర్, మహా:** పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత బలగాలు నిర్వహించిన మెరుపు దాడి అభినందనీయమని కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కీర్తించారు. పాకిస్తాన్ లోని మూడు ఉగ్రవాద సంస్థలలో 9 శిబిరాల్లో దాక్కున్న ఉగ్రవాదులను పెద్ద సంఖ్యలో హతమార్చిన భారత సైన్యానికి ఆమె సెల్యూట్ చేసి అభినందించారు..

# దర్జాగా ప్రభుత్వ స్థలాలకబ్జా

## దాటవేసే ధోరణితో సమాధానం చెబుతున్నా ఎమ్మార్వో

**రాజేంద్రనగర్, మహా :** రంగారెడ్డి జిల్లా గంధంగూడ ,బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ,గండిపేట్,, సర్వేనెంబర్ 62 లో గల ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు దర్జాగా జరుగుతున్నాయి. మూడు నెలల క్రితం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేదు. గురువారం రెండవసారి ఫిర్యాదు చేయడానికి వెళ్లి అడిగితే ,సర్వే చేసి నివేదిక పంపుతాం అంటూ దాటవేసి ధోరణి సమాధానం చెబుతున్నారు. గత మూడు నెలల నుంచి ఇలాగే చెబుతున్నారు. సర్వే ఎప్పుడు చేస్తారో అని అడిగితే, సర్వేయర్ రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పనులే ఇంతవరకు పూర్తి చేయలేదు. ఈ పిర్యాదు సంగతి దేవుడెరుగు అంటూ ఎమ్మార్వో బదులు చెప్పడం గమనహరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని హైడ్రన్ ఏర్పాటు చేశారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను కాపాడుతుంటే. ఈ విధంగా కొంతమంది బడా బాబులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి దర్జాగా బౌలాంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. వెంటనే అధికారులు ఇటువంటి అక్రమ నిర్మాణాలు మీద చర్యలు తీసుకొని, ప్రభుత్వ స్థలాలను కాపాడలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ ఎమ్మార్వో ని కోరారు.

# అత్యున్నత ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన

### మంచి ఫలితాల కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

### జిల్లా విద్యాధికారి సుసిందర్ రావు



**రాజేంద్రనగర్, మహా ,** బడిబాట కార్యక్రమంలో భాగంగా సాతాంరాయిలోని ప్రభుత్వ పాఠశాల లోని ఉపాధ్యాయులందరూ ఉదయం 6 గంటల నుంచి గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు గల పిల్లలందరినీ , ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ప్రభుత్వ పాఠశాల వైపు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితులను చేయాలని జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి మెరిట్ ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమించబడతారు. వారి వద్ద నుంచి సరైన బోధనతో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారు. ప్రైవేటు పాఠశాలను తల్లిదండ్రులు నిషేధించాలి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపాలి అన్నారు. విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గురువారం రెండు రోజులను కలిసి మొత్తము వందమంది విద్యార్థులను గ్రామంలో గుర్తించాం, వారందరినీ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ అయ్యేవిధంగా తల్లిదండ్రులను ఒప్పించడ జరిగిందన్నారు. జిల్లా విద్యాధికారి సి సుసింధర్ రావు ఉపాధ్యాయుల తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులందరికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన శిక్షణ కార్యక్రమం కూడా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. రేపు కూడా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, జడ్. పి. హెచ్.ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్, విద్యార్థుల తల్లిదండ్రు పాల్గొన్నారు.

## గుర్రం పల్లి గ్రామంలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ యాత్ర లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,మహా:** చౌదరిగూడ మండలంలోని గుర్రం పల్లి గ్రామంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గుర్రంపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..నేడు రాజ్యాంగ సంస్థలను, రాజ్యాంగం ను నిర్వీర్యం చేసే ఏ శక్తినైనా అడ్డుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి అట్టడుగు వర్గాల వారికి స్వేచ, సమానత్వం కల్పించారని అన్నారు. గాంధీ,అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి అందరిని జాగృతం చేయాల్సిన అవశ్యకత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి,జితేందర్ రెడ్డి,రోహిత్ రెడ్డి,కొమ్ము కృష్ణ,అందే మోహన్, ముబారక్ అలీ ఖాన్ , సీతారాం,తుపాకుల శేఖర్,మాజీ సర్పంచులు నర్సప్ప పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఔటర్ రింగ్గు రోడ్డు పై టాయోటో కారు బీభత్సం

### టైర్ మారుస్తున్న రికవరీ వ్యాన్ డ్రైవర్ శివ కేశవను టయోటో కారు ఢీకొనడంతో కాలిలో ఎగిసిపడి మృతి



**రాజేంద్రనగర్, మహా :** హైదరాబాద్ నుండి ఔటర్ రింగు రోడ్డు మీదుగా శంషాబాద్ వైపు వెళుతున్న కారు. హిమాయత్ సాగర్ ఎగ్జిట్ వద్దకు రాగానే సడన్ గా ఆగిపోయింది. వెంటనే ఔటర్ సిబ్బందికి సమాచారం అందించిన కారు డ్రైవర్. కారు టైర్ మారుస్తున్న రికవరీ వ్యాన్ డ్రైవర్ శివ కేశవ ను ఢీ కొట్టిన టయోటో కారు. గాలి లో ఎగిరి పడ్డ డ్రైవర్ శివ కేశవ అక్కడికక్కడే మృతి చెందాడు, మరోకరికి తీవ్ర గాయాలు అయ్యాయి ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగము నిర్లక్ష్యంగా నడపడం ప్రమాదానికి కారణం అంటున్న పోలీసులు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నుజ్జునుజ్జు అయిన మూడు కార్లు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.

# పార్టీని నమ్ముకుని కష్టపడ్డ వ్యక్తులకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది

## జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా :** మైలర్ దేవ్ పల్లి డివిజన్, అధ్యక్షులుగా నియమితులైన పాండు యాదవ్, వినయ్ రెడ్డి,లు రంగా రెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అడికె రాజు, రవి, రమణ గుప్తా, ఆంజనేయులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఉండవు కానీ ఏదేచ్ఛగా అడ్మిషన్లు,తరగతులు నిర్వహిస్తారు

### అధికారులను మేనేజ్ చేసుకుంటే మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అనే ధీమా???

### రెసొనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్ ట్యూషన్ పై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించని వైన్యం

### ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం తో ఏదేచ్ఛగా సాగుతున్న కార్పొరేట్ కళాశాలల దంద

### అడ్డు,అదుపు లేకుండా రెచ్చిపోతున్న కార్పొరేట్ కళాశాలలు

### అండర్ కన్స్ట్రక్షన్ లో ఉన్న బిల్డింగ్ లో అనుకోని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరు???




**బాలాపూర్ మహా:** చైతన్యపురి లో ఉన్న రెసొనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్ ట్యూషన్ జూనియర్ కాలేజీ కి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న కాలేజీ వద్ద ఆందోళనకు దిగిన యూత్ కాంగ్రెస్,NSUI,BJYM నాయకు. బిల్డింగ్ అండర్ కన్స్ట్రక్షన్స్ లో వుండగానే అడ్మిషన్లు తీసుకుంటున్నారని,విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని కళాశాల ముందు ఆందోళనకు దిగారు. ఒక్క విద్యార్థి నుంచి 1,50,000 ఫీజులు వసూలు చేస్తున్నారని ఇదేమిటని అడుగుతే కాలేజీ యజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ కళాశాలల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని రెసొనెన్స్ కాలేజీ పై ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని BJYM నాయకులు అన్నారు. అధికారులు,కాలేజీ వారి తో కుమ్మక్కై అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాల పై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అనుమతి లేకుండా నడుస్తున్న కళాశాల ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు నిజాయితీగా పని చేసినప్పుడే ఇలాంటి కళాశాలలకు అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తల్లితండ్రులు కూడా కళాశాలలో జాయిన్ చేయించే ముందు అనుమతులు ఉన్నాయా లేవా అనే అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు.

# మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో 220వ ఉచిత వివాహం

## దాతల సహాయంతో పుణ్య కార్యక్రమం

### ఉచిత వివాహాలు జరిపిస్తూ మనసున్న మహారాజుగా పేదల హృదయాల లో నిలుస్తున్న ఉపేందర్ గుప్త

### పదిహేను రోజుల ముందు సంప్రదిస్తే అంగరంగ వైభవంగా హిందూ సంప్రదాయ పద్ధతిలో ఉచిత వివాహం

### ఆశ్రయ హోమ్ అవే ఫ్రం హోమ్ వారి ఆర్గనైజేషన్ తరపున అమ్మాయి కి వివాహం

**బాలాపూర్ మహా:** ఒక వివాహం జరిపించాలంటేనే ఎంతో కష్టతరమైన ఈ రోజులలో దాతల సహకారంతో మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో 220 వ ఉచిత వివాహం వరుడు విజయ్ కుమార్ వధువు విమల (పాయల్) తో హిందూ సంప్రదాయం ప్రకారం ఉచిత వివాహం జరిపించారు. ఈ ఉచిత వివాహానికి సహకరించిన సుధాకర్,ఉదయలక్ష్మి కుమారుడు సచిన్, సంధ్య ఆర్థిక సహకారం తో నాగోల్,మోహన్ నగర్ లోని ధ్యానసాంజనేయ స్వామి దేవాలయం లో పేద జంటకు వివాహం జరిపించామని మొగులపల్లి ఉపేందర్ గుప్త తెలిపారు. ఈ నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని మనసా వాచా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమం దేవుడిచ్చిన వరంగా భావిస్తాన ని ఆయన తెలిపారు. ఎవరైనా పేదవారు వివాహం జరిపించుకోలేని పరిస్థితుల్లో ఉంటే 15 రోజుల ముందు మమ్ములను సంప్రదిస్తే ఆ పేద జంటకు పుస్తెలు, మెట్టెలు,పెళ్లికి వచ్చిన వారికి భోజనం సదుపాయం కల్పిస్తామని వారు అన్నారు. ఈ ఉచిత వివాహ కార్యక్రమానికి మాజీ డిజిపి జయ చంద్రారెడ్డి,ఎమ్మెల్సీ బొగారపు దయానంద్ గుప్త,ఆశ్రయ హోమ్ అవే ఫ్రం హోమ్ ఆర్గనైజేషన్ ఆర్డీల గ్రేస్,తుమ్మల బాల్ రెడ్డి, మొగుళ్ళపల్లి యువసేన యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గండ్ర

**కాటారం, మహా :** భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను రైతులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను రైతులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన మరియు పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి నూతన ఆర్ఓ



ఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోనే ఒక్క రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మొత్తం 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రేగొండలో జరిగే భూ భారతి సదస్సుకు 10 లేదా 11వ తేదీన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# సరస్వతి పుష్కరాల ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

## క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణకు డ్యూటీ రోస్టర్.. అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**కాటారం, మహా :** సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనులు పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని అన్నారు. తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపీడీఓలు పారిశుధ్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి పరిశుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సరస్వతి. మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్, ఉచిత అన్నదానం ఇలా ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం నుండి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.



రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక మరియు తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తనిఖీ చేశారు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఐజి చంద్రశేఖర్ రెడ్డి

**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే సరస్వతీపుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐ జి చంద్రశేఖర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐ జి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరువుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐ జి కి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్ ఐ తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో రంగారెడ్డి జిల్లాకు ఉత్తమ అవార్డు

## అందుకున్న జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీలత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)ద్వారా అమలు చేస్తున్న బ్యాంక్ లింకేజ్ రుణాలను, రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు 112% అందించినందుకు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీలత అందుకున్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రజాభవన్లో నిర్వహించిన 2025 26 ఆర్థిక సంవత్సర బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను, వార్షిక ప్రణాళికలను పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తో కలిసి మంత్రి ప్రారంభించడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో 2024 25 ఆర్థిక సంవత్సరం నాటికి 15,571 సంఘాలకు 850 కోట్ల 42 లక్షల టార్గెట్ కు గాను 959 కోట్ల 18 లక్షలు అంటే 112% చేదించినందుకు, ఈ అవార్డు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి బ్యాంక్ అధికారులు, అడిషనల్ డిఆర్డిఓ సూర్యరావు, పిడిఎఫ్ బాలరాజ్, ఏపీఎంలు సత్యనారాయణ, యాదగిరి, జిల్లా సమాఖ్య కార్యదర్శి కవిత, సిసి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన పోలీసులకు నివాళులు అర్పించిన మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు



**హన్మకొండ మహా:** తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ శ్రీధర్ సందీప్, పవన్ కళ్యాణ్ ల పార్థివ దేహాల పై హన్మకొండ లోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ (సీతక్క). ఈ సందర్భం గా నివాళులు అర్పించిన వారిలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్న పేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, డి జీ పి జితేందర్, గ్రేహౌండ్ ఐ జీ స్టీఫెన్ రవీంద్ర, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఇతర పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

# జల్ హి అమృత్ శిక్షణకు హాజరైన బల్దియా కమిషనర్

## డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### మెట్రో వాటర్ సప్లై& సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతుల పరిశీలన

**వరంగల్ మహా;** సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అర్బన్ గవర్నెన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్లో రాష్ట్రంలోని పది మున్సిపల్ కమిషనర్లతో (జల్ హి అమృత్ అటల్ మిషన్ ఫర్ విజువనెన్స్ అండ్ అర్బన్ ఇన్ ట్రాన్స్ఫర్మేషన్) 2.0 క్రింద నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరం, కార్యశాలలో జి డబ్ల్యుఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. జల్ హి అమృత్ 2.0 లక్ష్యం, మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగించడం ద్వారా నీటి నిర్వహణను మెరుగుపరచడం, శుద్ధి కర్మాగారాల నిర్వహణకు సమర్థవంతంగా చేయించడం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. వ్యర్థజల పునర్వినియోగ వనరుల కేంద్రం (డబ్ల్యూ ఆర్ ఆర్ సి)ను ఏర్పాటు చేయడానికి మరియు పట్టణ



వ్యర్థజల శుద్ధి ప్లాంట్లను (యు డబ్ల్యూ టి పి ఎస్) బలోపేతం చేయడానికి అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కలిగించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ యొక్క శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, బయోసాలిడ్ నిర్వహణలోని కొన్ని ఉత్తమ పద్ధతులను బృందానికి క్షేత్రస్థాయి లో పరిచయం చేశారు.అలాగే అమృత్ 2.0 లక్ష్యాలు, ప్రోత్సాహక నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయడం మరియు సమీక్షించడం పై వర్క్ షాప్ లో అవగాహన కల్పించారు.

# వన్ నేషన్- వన్ ఎలెక్షన్ జమిలి ఎన్నికలపై అవగాహన సదస్సు

**వరంగల్ మహా;** వరంగల్ నగరం రంగశాయిపేటలో గల 42 వ డివిజన్ లో వన్ నేషన్ వన్ ఎలెక్షన్ జమిలి ఎనికల పై ప్రభావ శీలా వ్యక్తులతో నాయకులు వన్ నేషన్ వన్ ఎలెక్షన్ జిల్లా కో కన్వీనర శేర్ల, అనిల్ కుమార్, అధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేవి భారతదేశ ఎన్నికల వ్యవస్థలో ప్రతిపాదిత సంస్కరణ, లోక్‌సభ జాతీయ పార్లమెంటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలు ఏడాది పొడవున నిర్వహించకుండా ఒకే సమయంలో నిర్వహించ బడతాయి.

**పెరిగిన సామర్థ్యం ఏకకాలంలో**

ఎన్నికలు ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించగలవని, ఖర్చులు, రవాణా సవాళ్లను తగ్గించగలవని మెరుగైన పాలన సమలేఖనం చేయడం ద్వారా ప్రభుత్వాలు శాశ్వత ప్రచార విధానంలో కాకుండా పాలనపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చునని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మూడు పర్యాయాలు జమిలీ ఎన్నికలు జరిగినప్పటికీ ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయాల వల్ల ఆ పద్ధతికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. దీని వల్ల ప్రజాధనం ఎంతో వృధా అవుతుందని దేశంలోనైనా రాష్ట్రాలలోనైనా ఎన్నికలు అభివృద్ధికి ఆటంకంలా మారకూడదనే సదుఉద్దేశంతో దేశంలో మళ్ళీ జమిలీ ఎన్నికల పద్ధతికి త్వరలో బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఈ బిల్లుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరుకుంటున్నామని అన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు అనగా స్థానిక సంస్థల నుండి మొదలుకొని పార్లమెంట్ ఎన్నికల వరకు ఒకేసారి జరిగినట్లయితే ప్రజలకు చాలా ఆర్థిక బలం పెరుగుతుందని, కాలం వృధా కాకుండా అభివృద్ధి వైపు దృష్టి పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఎప్పటికీ ఎన్నికలు జరిగినట్లయితే ఎలక్షన్ కోడ్ లతో అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్,రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రంగశాయిపేట, బి యూనిట్ అధ్యక్షులు పాకాల చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోధుమల కొమురయ్య పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్లు పనితీరు మెరుగు పర్చుకోవాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ మహా;** బల్దియా లో వివిధ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఈ ఆధునిక కాలంలో తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వారికి సూచించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో వారి పనితీరు, ఏమైనా సమస్యలు తదితర అంశాల పై మేయర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని సెక్షన్లలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికపుడు కొత్త సాఫ్ట్వేర్, సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికనుగుణంగా పనితనంలో ప్రతిభ కనబరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్ కు ఏ సెక్షన్ కేటాయించిన ఆ సెక్షన్ విధులను అంకిత భావంతో నిర్వర్తించేలా సిద్ధంగా ఉండాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ మేనేజర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**హన్మకొండ, మహా;** త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గురువారం ఈ.వి.ఎం గిడ్డంగిని తనిఖీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తనిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టీ.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.






# ఇసుక లారీ టూవీలర్ ఢీ

## ఒకరి మృతి

**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో 353 జాతీయ రహదారిపై చింతకాని క్రాస్ రోడ్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన తుల్సెగారి రాజలింగు వివాహానికి హాజరై మోటారు సైకిల్ పై ఇంటికి వెళ్తున్న క్రమంలో చింతకానిక్ క్రాస్ రోడ్ వద్ద పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన బారికేడ్లు వద్ద వరంగల్ వైపు వెళ్తున్న ఇసుక లారీ ఢీ కొనడంతో బైక్ పై నుండి రాజలింగు రోడ్డుపై కింద పడి అక్కడికక్కడే మరణించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ పరారీలో ఉన్నారు. కాటారం సబ్ ఇన్స్పెక్టర్ మ్యాకల అభినవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. సుమారు గంట సేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. అడ్డు అదుపులేని ఇసుక లారీల రవాణాతో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భక్తుల దాహార్తి కోసం శివాలయంలో వాటర్ ప్లాంటు ఏర్పాటు

**మేళ్లచెరువు, మహా;** మేళ్లచెరువు మండల కేంద్రం లోని ఇష్ట కామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాగునీటి అవసరాల కోసం దివీస్ లేబరోటరీస్ వాటర్ ప్లాంట్ ను గురువారం ప్రారంభించారు.దివీస్ లేబరోటరీస్ సిఎస్ఆర్ తెలంగాణ ఇంచార్జి, చౌటుప్పల్ బ్రాంచ్ కు చెందిన బొప్పాడి కిషోర్ కుమార్,ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డిలు రిబ్బన్ కత్తిరించి ప్లాంట్ ను ప్రారంభించారు.2 వేల లీటర్ల కెపాసిటీతో రెండేళ్లపాటు సర్వీస్ ఇచ్చేవిధంగా రూ16.04 లక్షల వ్యయంతో నిర్మించి స్వామి వారికి బహుకరించామని కిషోర్ కుమార్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని ఆలయాల్లో ఇది తొలివాటర్ ప్లాంట్ అని వివరించారు. భక్తుల తాగునీటి కోసం ఏర్పాటు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు చైర్మన్ శంభిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.శాశ్వతంగా భక్తులకుతాగునీటి అవసరాలు తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఈఓ గుజ్జుల కొండారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎల్ రెన్యువేషన్ కమిటీ సభ్యులు ఓరుగంటి నరసింహారావు, శాగం రెడ్డి గోవింద్ రెడ్డి, కంతం శ్రీనివాసరావు, శెట్టి రామచంద్రరావు, కాకునూరి వెంకటరెడ్డి, గజ్జల శంకర్ రెడ్డి, త్రిపుర నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టండి

## మదర్సాలల్లో నివసించేవారిపై వివరాలు సేకరించాలి

## తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి

**కరీంనగర్, మహా:** పహల్గం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చేపట్టాలని , ఆ దిశగా జాబితా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని , అలాగే తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సాలాల్లో నివసించే ఇతర రాష్టాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాలను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం వినతపత్రం సమర్పించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహల్గం జరిగిన ఉగ్రవాదుల దాడుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై అనేక చర్యలు చేపట్టిందన్నారు. అలాగే దేశంలో ఉన్న పాకిస్తానీలను గడువులోగా వెళ్ళిపోవాలని తెలియజేసిన కొంతమంది ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. అలాంటి వారందరినీ గుర్తించి , జాబితా చేసి తక్షణం దేశం నుండి పంపించడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి పంపించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు . అలాగే మదర్సాలలో వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యం లో కరీంనగర్ కు దగ్గరగా హైవే కు ఆనుకొని ఉన్నటువంటి మండలం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో కోరారు. వివిధ గ్రామాల్లో గత ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాల లో నివసించే తెలంగాణే తరుల వివరాలను సేకరించాలని కోరారు. భారత ప్రభుత్వం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుండా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. అనంతరం నూతనంగా తిమ్మాపూర్ భాధ్యతలు తీసుకున్న తహసీల్దార్ ను శాలువాతో సన్మానం చేసారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లారెడ్డి,వేల్పుల ఓదయ్య,దుర్గుంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్,వేల్పుల అరవింద్ తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ ఆ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలు, మహిళలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంతో దీని పై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు, రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం అలాగే నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయగా గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబుల పై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్ 40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10, చొప్పున కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ బర్త్ డే వేడుకలు

**కరీంనగర్, మహా:**

తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, భూక్యా రజనీష్ ఆర్ దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వాసి కావడం మన అదృష్టమని, ఆయన భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని, అదేవిదంగా ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యదర్శి ఎస్ శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కొత్తకొండ శంకర్, సృజన్ కుమార్, శ్రీరాముల కిషన్, పెంచల లక్ష్మణ్ రావు ,బద్దం నర్సింహారెడ్డి, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, టి. రఘువీర్, మంచికట్ల రాజేశం, కొత్త నరసింహారెడ్డి, వి . కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నెలకు వారం రోజులే పని

## ఏడాది రూ.66 లక్షల సంపాదన



నెల మొత్తం పనిచేసినా జీతాలు సరిగ్గా ఇవ్వని సంస్థలు చాలానే ఉన్నాయి. అయితే నెలకు కేవలం వారం రోజులు మాత్రమే పనిచేస్తూ.. ఓ వ్యక్తి ఏడాదికి 66 లక్షల రూపాయల కంటే ఎక్కువ సంపాదిస్తున్నట్లు వెల్లడించాడు. దీనికి సంబంధించిన సోషల్ మీడియా పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. నేను సంవత్సరానికి రూ. 66 లక్షల కంటే ఎక్కువ సంపాదిస్తున్నాను. ఉద్యోగం విషయంలో చాలా ఖచ్చితంగా, సమర్థవంతంగా ఉంటాను. అయితే నెలకు వారం రోజులు మాత్రమే పనిచేస్తాను. మిగిలిన సమయం మొత్తం టీవీ షోలు చూడటం, పాడ్‌కాస్ట్‌లు వంటివి చూడటం వంటివి చూస్తానని రెడ్డిట్ యూజర్ పేర్కొన్నాడు. నేను ఉద్యోగంలో చేరినప్పుడు చాలా వెనుకబడి ఉండేవాడిని. ఆ తరువాతనే అన్నీ నేర్చుకున్నాను. పనిచేయడం వేగంగా నేర్చుకున్నాను. నేను నిమిషానికి 75 పదాలు టైప్ చేయగలిగాను. ఎటువంటి తప్పులు లేకుండా పని చేయగలిగాను. నా పనికి సంబంధించి ఎవరూ కంప్లైంట్స్ చేయలేదు. నేను మా కంపెనీలో బెస్ట్ ఎంప్లాయిగా నిలిచాను. క్లయింట్‌లతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. నా పనిని నేనే పూర్తి చేస్తాను. అయితే వారం రోజులు మాత్రమే పనిచేస్తానని ఆ వ్యక్తి స్పష్టం చేసాడు. నేను కూడా ఒకప్పుడు చాలా చదివేవాడిని. ఒక సంవత్సరంలో 200 పుస్తకాలు చదివాను. నాకు ఇష్టమైన ప్రతి అంశంపై లోతుగా పరిశోధన చేసాను. మరి ఇప్పుడు.. నాకు బోర్ కొడుతోంది. ప్రతిదీ సరిగ్గా చేయడం మంచిదని నేను అనుకున్నాను. తక్కువ పనిలోనే ఎక్కువ సాధిస్తున్నాను. అయితే ఏదో ఒక విధంగా నేను కష్టపడుతున్నప్పుడు కంటే ఇప్పుడు అధ్వాన్నంగా ఉన్నాను. ఇది సరైనది కాదని చెప్పాడు. ఈ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవ్వడంతో.. పలువురు నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొందరు మా పరిస్థితి కూడా ఇలాగే ఉందని అన్నారు. ఇంకొందరు పనిలో తీరిక లేకుండా పోతోందని నిరాశను వ్యక్తం చేశారు.

# రైల్వే టికెట్‌తో రోజుకు రూ. 10వేలు, వారానికి రూ. 50వేలు

టికెట్ లేకుండా ట్రైన్లలో ప్రయాణించేవారి సంఖ్య చాలానే ఉంది. దీనిని నివారించడానికి ఇండియన్ రైల్వే ఓ విన్నూత చర్యకు శ్రీకారం చుట్టింది. ప్రతి రోజూ సుమారు 24 మిలియన్ల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ముంబై డివిజన్.. ఎఫ్‌సీబీ ఇండియా యాడ్ ఏజన్సీతో జతకట్టి.. 'లక్కీ యాత్ర' అనే ప్రచారం ప్రారంభించింది. ఇండియన్ రైల్వే.. ప్రారంభించిన ఈ లక్కీ యాత్ర ప్రచారంలో భాగంగా ప్రతి రోజూ ఒక ప్రయాణికునికి రూ. 10వేలు, వారానికి ఒక ప్రయాణికునికి రూ. 50వేలు ప్రైజ్ మనీ అందించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ టికెట్ కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం ప్రారభించడం జరిగింది. ఇది వచ్చే వారం నుంచి ప్రారంభమై ఎనిమిది వారాలు పాటు అమలులో ఉంటుందని తెలుస్తోంది. టికెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య ఎక్కువ కావడం వల్ల.. ఇండియన్ రైల్వే ప్రతి ఏటా కోట్ల రూపాయలను కోల్పోతోంది. అయితే ఇప్పుడు ప్రైజ్ మనీ అనే ప్రచారం ప్రారభించడంతో.. ప్రైజ్ కోసమైనా కొందరు ట్రైన్ టికెట్ కొనుగోలు చేస్తారు. ప్రైజ్ మనీ కేవలం ట్రైన్ టికెట్ తీసుకునే వారికి మాత్రమే కాకుండా.. సీజన్ పాస్‌లు తీసుకున్నవారికి కూడా లభిస్తుంది. ప్రతిరోజు.. సబర్బన్ స్టేషన్‌లో టికెట్ ఎగ్జామినర్ ఒక ప్రయాణికుడిని ఎంపిక చేస్తారు. అతడు చెల్లుబాటు అయ్యే రోజువారీ టికెట్ లేదా సీజన్ పాస్‌ను కలిగి ఉన్నట్లయితే.. రూ. 10,000 నగదు బహుమతిని అక్కడికక్కడే ఇవ్వడం జరుగుతుంది. ఇలాగే వారానికి ఒకరిని ఎంపిక చేసి రూ. 50000 ప్రైజ్ మనీ అందిస్తారు. సెంట్రల్ రైల్వే ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ల సమయంలో రోజుకు 4,000 నుంచి 5,000 మంది టికెట్ లేని ప్రయాణికులను




పట్టుకుంటుంది. టికెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికుల సంఖ్యను తగ్గించడానికి.. 'లక్కీ యాత్ర' అనే ప్రచారం ప్రారంభమైంది. దీని ద్వారా ఎక్కువ మందిని టికెట్స్ కొనేలా చేయొచ్చని అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ప్రచారం ప్రస్తుతం ముంబైలో మాత్రమే అమలులో ఉన్నట్లు తెలుస్తోంది.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



గురువారం ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం నష్టంతో 80,334.81 వద్ద, నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద నిలిచాయి. గిన్ని ఫిలమెంట్స్, పావ్నా ఇండస్ట్రీస్, శంకర బిల్డింగ్ ప్రొడక్ట్స్, గ్రిండ్‌వెల్ నార్టన్, శ్రీరామ్ పిస్టన్స్ & రింగ్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరగా.. అవలోన్ టెక్నాలజీస్, గోధా క్యాబ్‌కాన్ అండ్ ఇన్సులేషన్, రవీంద్ర ఎనర్జీ, కృతి ఇండస్ట్రీస్ (ఇండియా), డీబీ కార్ప్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

# గూగుల్ 200 ఉద్యోగాల్లో కోత!



విస్తృత పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే గ్లోబల్ బిజినెస్ యూనిట్ నుంచి గూగుల్ 200 మంది ఉద్యోగులను తొలగించింది. టీమ్ సహకారాన్ని పెంపొందించడానికి, కస్టమర్ సేవను మెరుగుపరచడానికి, క్రమబద్ధమైన కార్యకలాపాలను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటికే ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ వంటి కీలక ఉత్పత్తులను కలిగి ఉన్న గూగుల్ ప్లాట్‌ఫామ్ వివిధ విభాగాల్లో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. మారుతున్న మార్కెట్ డిమాండ్లు, పరిశ్రమ ధోరణుల నేపథ్యంలో తాజా లేఆఫ్స్‌ను ప్రకటించినట్లు పేర్కొంది. గూగుల్ కృత్రిమ మేధ, డేటా సెంటర్ టెక్నాలజీల్లో భారీగా పెట్టుబడి పెడుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు టెక్ కంపెనీలు ప్రాధాన్యమిస్తున్నాయి. భవిష్యత్తు వృద్ధికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞానాలకు అధికంగా ఖర్చు చేస్తున్నాయి. దాంతో ఉన్న ఉద్యోగులను ఆయా విభాగాలకు కేటాయిస్తున్నాయి.

### ప్రముఖ కంపెనీల్లోనూ ఇదే ధోరణి

గూగుల్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి ప్రముఖ కంపెనీలు ఇటీవల ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించాయి. ఇది పరిశ్రమ వ్యాప్తంగా ఉద్యోగుల పునర్నిర్మాణాన్ని సూచిస్తుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో పోటీ పడేందుకు కంపెనీలు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి.

# ప్రముఖ కంపెనీలో 1,500 మందికి లేఆఫ్స్



ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల మధ్య దీర్ఘకాలిక సుస్థిరతను నిర్ధారించే లక్ష్యంతో ప్రముఖ ఆడిటింగ్ సంస్థ ప్రైస్‌వాటర్‌హౌజ్‌కూపర్స్(పీడబ్ల్యూసీ) 1,500 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ తాజా నిర్ణయంతో యూఎస్ కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ ఉద్యోగుల తొలగింపు దాని మొత్తం సిబ్బందిలో 2 శాతంగా ఉంది. ఆడిట్, ట్యాక్స్ విభాగాలకు చెందిన బాధిత ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ మీటింగ్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

### తొలగింపునకు కారణాలు

ప్రస్తుత వ్యాపార డిమాండ్లకు అనుగుణంగా కంపెనీ తన శ్రామిక శక్తిని సమీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. మారుతున్న మార్కెట్ పరిస్థితుల మధ్య దీర్ఘకాలిక సుస్థిరతను నిర్ధారించే లక్ష్యంతో ఆలోచనాత్మకంగానే ఈ చర్య తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. ఆర్థిక అనిశ్చితి, మారుతున్న ఖాతాదారుల డిమాండ్లు, పునర్నిర్మాణ ప్రయత్నాలు వంటి అంశాలను హైలైట్ చేస్తూ డెలాయిట్, కేపీఎంజీ వంటి సంస్థలు కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఉద్యోగుల తొలగింపును ప్రకటించాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మార్కెట్ తీరుకు అనుగుణంగా సంస్థలు మారుతున్నాయి.

### సవాళ్లు

తొలగింపులతో ప్రభావితమైన ఉద్యోగులు తిరిగి కొలువు సాంపాదించాలంటే సవాళ్లను ఎదుర్కోకతప్పదని కొందరు అభిప్రాయపడుతున్నారు. అకౌంటింగ్, ఫైనాన్షియల్ కన్సల్టింగ్ రంగంలో ఉపాధి అవకాశాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలు అభివృద్ధి చెందాల్సి ఉంటుంది. పెరిగిన ఆటోమేషన్, వ్యాపార వ్యూహాలతో ఆడిట్, ట్యాకేషన్ నిపుణులు డేటా అనలిటిక్స్, అడ్వైజరీ సర్వీసులు లేదా ప్రత్యేక ఫైనాన్స్ రంగాల్లో కొత్త అవకాశాలకు అనుగుణంగా మారవలసి ఉంటుంది.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





# లాహోర్‌ను వీడండి.. తమ పౌరులకు అమెరికా హెచ్చరిక



పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది. కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి. యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

# పీసీబీకి మరో దెబ్బ!..

## రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి?..

## PSLపై నీలినీడలు!

పహల్గామ్ ఉగ్రదాడికి బదులిచ్చేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ (Operation Sindoor) కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడటంతో పాటు.. మిసైళ్లతో దాడికి దిగింది. ఇందుకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. యాంటీ మిసైల్ స్టిసమ్‌తో గాల్లోనే పాక్ క్షిపణులను పేల్చివేసింది. ఇందులో భాగంగా లాహోర్, రావల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం.

**రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో**

ఈ క్రమంలో రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో భారత్ డ్రోన్ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. మైదానానికి దగ్గర్లోనే దాడి జరిగినట్లు సమాచారం. కాగా ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ (PSL) మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం (Babar Azam) కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఓ జర్నలిస్టు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డ్రోన్ దాడి నేపథ్యంలో అత్యవసరంగా సమావేశమైన పీసీబీ అధికారులు పీఎస్ఎల్ కొనసాగింపు , వేదికల మార్పు తదితర అంశాల గరించి చర్చినట్లు తెలుస్తోంది. కాగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ప్రస్తుతం పాక్‌లోనే ఉన్నారు.

**కరాచీలో**

మరోవైపు.. భారత్ పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది.ఇలాంటి సమయంలో పాక్ టీ20 లీగ్ కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రావల్పిండిలో ఈరోజు జరగాల్సిన మ్యాచ్‌ను కరాచీకి తరలించారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ2025 నిర్వహణ హక్కులు దక్కించుకు న్న పాక్.. ఇటీవలే భారీగా డబ్బు ఖర్చు పెట్టి స్టేడియాలను పునరుద్ధరించింది.



# ఉన్నట్టుండి భారత్ వచ్చిన సౌదీ మంత్రి

**న్యూఢిల్లీ:** సౌదీ అరేబియా విదేశాంగ శాఖ సహాయ మంత్రి అదెల్ అల్ జుబేర్ ఉన్నట్టుండి భారత్‌లో ప్రత్యక్షమయ్యారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ జరిపిన సైనిక దాడులతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా మంత్రి అప్రకటిత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. చెప్పాపెట్టకుండా భారత్ వచ్చిన అదెల్ అల్ జుబేర్ గురువారం న్యూఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలిశారు. సౌదీ అరేబియా వాతావరణ రాయబారి కూడా అయిన అదెల్ అల్ జుబేర్ తనను కలిసినట్లు జైశంకర్ నుండి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "ఈ ఉదయం సౌదీ అరేబియా విదేశాంగ శాఖ సహాయ మంత్రి అదెల్ అల్ జుబేర్‌తో మంచి సమావేశం జరిగింది" అని ఆయన అన్నారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని తొమ్మిది చోట్ల ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బుధవారం భారత్ జరిపిన సైనిక దాడులను ప్రస్తావిస్తూ ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవడంపై భారత్ దృక్పథాలను సౌదీ మంత్రితో పంచుకున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తో ద్వైపాక్షిక జాయింట్ కమిషన్ సమావేశానికి సహ అధ్యక్షత వహించేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి బుధవారం అర్ధరాత్రి న్యూఢిల్లీకి చేరుకున్న కొద్ది గంటల్లోనే జైశంకర్ తో సౌదీ మంత్రి భేటీ కావడం గమనార్హం.

# అది భారత సోషల్ మీడియా..

## పాక్ మంత్రి వింత సమాధానం



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' (Operation Sindoor) విజయవంతమైంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్తాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై భారత దళాలు మెరుపు దాడులు చేశాయి. ఇందుకు తామూ సమర్థవంతంగా ప్రతిఘటించామంటూ పాకిస్తాన్ ప్రకటించుకుంది. రాఫెల్స్ సహా ఐదు భారత యుద్ధ విమానాలను తమ బలగాలు కూల్చివేశాయంటూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేసింది. అయితే దీనిపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందించారు. భారత యుద్ధ విమానాలను పాకిస్తాన్ బలగాలు కూల్చివేశాయంటూ సోషల్ మీడియాలో చేసిన ఫేక్ ప్రచారాన్ని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడు. పాకిస్తాన్ తన వాదనను నిరూపించడానికి ఏదైనా ఆధారాలు ఉన్నాయా అని సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో విలేకరి అడిగ్గా ఆసిఫ్ వింత సమాధానం ఇచ్చాడు. 'అదంతా ఇండియన్ సోషల్ మీడియాలోనే తప్ప మన సోషల్ మీడియాలో కాదు. జెట్ విమానాల శిథిలాలు వారి వైపు పడ్డాయి. ఇదంతా భారత మీడియాలోనే ఉంది' అని వింతగా బదులిచ్చారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా తామూ రెండు రాఫెల్ జెట్‌లు, ఒక సు30తో సహా మూడు భారత వైమానిక దళ (IAF) యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ పేర్కొంది. అయితే, ఈ వాదనలను భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది. కార్యకలాపాల సమయంలో ఐఏఎఫ్ విమానాలు ఏవీ కోల్పోలేదని పేర్కొంది. ఇదంతా ఫేక్ ప్రచారమని తెలిపింది. పాకిస్తాన్ చేస్తున్నది ఫేక్ ప్రచారమని భారత ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ నివేదించింది. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా బహవల్‌పూర్ సమీపంలో భారత రాఫెల్ జెట్ ను పాకిస్థాన్ కూల్చివేసిందంటూ సోషల్ మీడియా షేర్ చేసిన ఫొటో 2021లో జరిగిన ప్రమాదానికి సంబంధించినదని తెలిపింది.

# ఆ దర్శకుడు నన్ను కొట్టలేదు.. బాగా చూసుకున్నాడు: హీరోయిన్



తమిళ దర్శకుడు బాలా గురించి ఇప్పటి జనరేషన్ కి పెద్దగా తెలియదు. ఎందుకంటే అప్పట్లో శివపుత్రుడు, సేతు, నేనే దేవుడిని, వాడు వీడు, పరదేశి తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. తర్వాత కాలంలో పూర్తిగా దర్శకత్వం తగ్గించేశారు. అయితే సెట్ లో హీరోహీరోయిన్లని ఈయన కొడతారనే టాక్ ఉంది. ఇప్పుడు ఈ విషయమై యువ హీరోయిన్ ఇవానా రియాక్ట్ అయింది. 'లవ్ టుడే' సినిమాతో హీరోయిన్ గా ఫేమస్ అయిన ఇవానా.. అంతకు ముందే తమిళంలో బాలా దర్శకత్వంలో 'నాచియార్'(తెలుగులో ఝూన్సీ) సినిమాలో ఈమె ఓ పాత్ర పోషించింది. అయితే ఈ మూవీ చేసేటప్పటి కీ తాను 12వ తరగతి చదువుతున్నానని, సెట్ అంతా చాలా కొత్తగా అనిపించేదని చెప్పుకొచ్చింది. అయితే బాలా తనని ఎప్పుడు కొట్టలేదని, షూటింగ్ టైంలో చాలా బాగా చూసుకున్నారని ఇవానా చెప్పుకొచ్చింది. కాకపోతే యాక్టింగ్ స్కూల్ లా సెట్ వాతావరణం అంతా చాలా స్ట్రిక్ట్ గా ఉండేదని అప్పటి విషయాల్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. 'లవ్ టుడే' తర్వాత అదే హీరో ప్రదీప్ రంగనాథ్ నటించిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'లో అతిథి పాత్రలో కనిపించింది. తెలుగులోనూ ఈమెకు రెండు చిత్రాల్లో అవకాశాలొచ్చాయి. అందులో ఒకటైన '#సింగిల్' ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది. ఈ శుక్రవారం (మే 09) థియేటర్లలోకి రానుంది.

# నీ శరీరం.. నీ ఇష్టం అన్నాడు

## దీపికా పదుకొణె

బాలీవుడ్ బ్యూటిఫుల్ కపుల్‌లో జంట రణ్‌వీర్ సింగ్- దీపికా పదుకొణె ఒకటి. 2018లో ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. దాదాపు ఆరేళ్ల తర్వాత 2024లో ఓ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. పిల్లలను కనడానికి ఇంత గ్యాప్ తీసుకోవడం తన నిర్ణయమే అంటోంది దీపికా. ఈ విషయంలో రణ్‌వీర్ సింగ్ తనకు ఎంతో సపోర్ట్‌గా నిలిచాడని చెప్పింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..ప్రెగ్నెన్సీ విషయంలో రణ్‌వీర్ ఎంత క్లారిటీగా ఉన్నారనే విషయాన్ని చెబుతూ భర్తపై ప్రశంసల వర్షం కురిపించింది. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్‌తో మాట్లాడుతూ..ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ..'పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. నీ శరీరంలోనే బేబీ పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం' అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చిది.

ఇక తన కూతురుకి దువా అనే ఎందుకు పెట్టారో వివరిస్తూ.. 'బేబీకి పేరు పెట్టే విషయంలో మేం తొందరపడలేదు. బిడ్డ పుట్టిన రెండు నెలల తర్వాత పేరు పెట్టాం. ముందుగా బేబీ క్షేమంగా మా చేతుల్లోకి రావాలనే కోరుకున్నాం.దువా అనే పేరు కూడా అనుకోకుండా పెట్టేశాం. ఓ రోజు రాత్రి సెట్‌లో ఉన్న రణ్‌వీర్‌కి మెసేజ్ చేశాను. బేబీ పేరు గురించి చర్చిస్తూ 'దువా' అన్నాను. వెంటనే ఓకే చెప్పేశాడు. అదే పేరును మేం ప్రకటించాం. అరబిక్ భాషలో దువా అంటే ప్రార్థన అని అర్థం. మా ప్రార్థనలకు సమాధానమే ఈ పాప అని అర్థం వచ్చేలా ఆ పేరు పెట్టేశాం'అని దీపికా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాలకు బ్రేక్ తీసుకొని పూర్తి సమయం బేబీకి కేటాయించింది. కల్కి 2లో నటించబోతుంది. అలాగే షారుఖ్ ఖాన్ కొత్త సినిమాలో కూడా నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.





# కామెంట్స్ చేసి నిషేధానికి గురయ్యారు

మన దేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వల్ల 80 మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. మరోవైపు ఆపరేషన్ సింధూర్ పై పాక్ నటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ కామెంట్స్ చేయడంపై ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వీరిని తక్షణమే బాలీవుడ్ నుంచి నిషేధిస్తున్నట్లు లేఖ విడుదల చేసింది. ఇలాంటి వారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని కోరింది. 'వారి (ఫవాద్‌మహిరా) కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరిచేలా ఉన్నాయి. అలానే ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులని కూడా అవమానించేలా ఉన్నాయి. మన ఇండస్ట్రీలో పనిచేసే పాక్ నటీనటులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా నిషేధం విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు' 'కళ పేరుతో ఇలాంటి నటీనటుల్ని గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌవరపరచం లాంటిదే. చిత్రపరిశ్రమ దీన్ని అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం' అని ఆల్ ఇండియా సినీ వర్కర్క్ అసోసియేషన్ పేర్కొంది.

గత నెలలో పహల్గామ్ లో జరిగిన దాడికి ప్రతీకార చర్యగా.. మంగళవారం అర్థరాత్రి పాక్ ఆక్రమిత కశ్మీర్ పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడి చేసింది. 9 స్థావరాలపై దాడి చేయగా 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇకపోతే ఫవాద్ ఖాన్ నటించిన హిందీ సినిమా 'అబిర్ గులాల్'. మే 9న రిలీజ్ అనుకున్నారు కానీ ఇప్పుడా సినిమా అటకెక్కిపోయినట్లే.


క్రీడా వార్తలు
SPORTS NEWS


# ఐపీఎల్-2025లో ఓ మార్పు

ఐపీఎల్2025 (IPL 2025)లో భాగంగా ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ (MI Vs PBKS) జట్ల మధ్య జరగనున్న మ్యాచ్ వేదిక మారింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆదివారం (మే 11) ధర్మశాల వేదికగా ఈ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో వేదికను ధర్మశాల (Dharmashala) నుంచి అహ్మదాబాద్‌కు మార్చారు.



### సిద్ధంగా ఉన్నాం

గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్ పటేల్ ఈ విషయం గురించి స్పోర్ట్‌స్టార్‌కు వెల్లడించారు. "చివరి నిమిషంలో ధర్మశాల నుంచి వేదికను మార్చాల్సి వచ్చినపుడు.. బీసీసీఐ మమ్మల్ని సంప్రదించింది. మ్యాచ్ నిర్వహణకు మేము సిద్ధంగా ఉన్నామని వారికి సమాచారం ఇచ్చాము" అని తెలిపారు. కాగా ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ పంజాబ్ కింగ్స్‌కు రెండో సొంత మైదానం. ఇక్కడ మూడు మ్యాచ్‌లు ఆడేందుకు షెడ్యూల్ ఖరారైంది. ఈ క్రమంలో ఇప్పటికే అక్కడ శ్రేయస్ సేన ఓ మ్యాచ్ ఆడింది. మే 3న లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడి 37 పరుగులు తేడాతో గెలిచింది. ఇక ఈ రోజు అంటే మే 8న ఢిల్లీ క్యాపిటల్స్‌తో పంజాబ్ మ్యాచ్ ఆడుతుంది. ఈ క్రమంలో మే 11న ముంబై ఇండియన్స్‌ను ఢీకొట్టాల్సి ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రెండు రోజుల పాటు ధర్మశాల విమానాశ్రయాన్ని మూసివేశారు. దీంతో ముంబై ఇండియన్స్ జట్టు అక్కడికి ప్రయాణించే పరిస్థితి లేదు.

### వాంఖడేకు మారుస్తారనుకుంటే

ఈ నేపథ్యంలో వేదికను ముంబైలోని వాంఖడేకు మారుస్తారని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, ఏ జట్టుకు హోం అడ్వాంటేజీ ఉండకూడదనే ఉద్దేశంతో వేదికను తటస్థంగా అహ్మదాబాద్‌కు మార్చినట్లు సమాచారం. నరేంద్ర మోదీ స్టేడియంలో మ్యాచ్ ఆడేందుకు ముంబై గురువారమే అక్కడికి చేరుకునే అవకాశం ఉండగా.. పంజాబ్ ఢిల్లీతో మ్యాచ్ ముగిసిన తర్వాత అక్కడికి చేరుకోనుంది.

### భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు

కాగా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట ముష్కరులకు బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో దాయాది దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉగ్రవాద శిబిరాలపై దాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఆర్మీ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడింది. మిసైళ్లతోనూ దాడి చేయగా భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది. ఈ క్రమంలో ధర్మశాలలో పంజాబ్ ఢిల్లీ మ్యాచ్‌కు భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉంటే.. పంజాబ్ ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఏడు గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ప్రస్తుతం 15 పాయింట్లు కలిగి ఉన్న పంజాబ్.. పట్టికలో మూడో స్థానంలో ఉంది. మరోవైపు ముంబై నాలుగో స్థానంలో ఉండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

# వెలగని ఫ్లడ్ లైట్స్.. ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ రద్దు..!



ప్లే ఆఫ్స్ బెర్తులు ఖరారు చేసుకోవాలనుకున్న పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద షాక్. సాంకేతిక కారణాల వల్ల ధర్మశాలలో వేదికగా జరుగుతున్న మ్యాచ్ రద్దయ్యింది. పంజాబ్ ఇన్నింగ్స్ మధ్యలో ఫ్లడ్ లైట్ వెలగకపోవడంతో.. సాంకేతిక కారణాలతో మ్యాచ్‌ను ఆపేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయించనున్నారు. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ చివరకు ఫలితం తేలకుండానే రద్దయ్యింది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్ వద్ద ఫ్లడ్ లైట్ హఠాత్తుగా ఆగిపోయింది. దాన్ని సరిచేసేందుకు సిబ్బంది ప్రయత్నించారు. కానీ, అది వెలగకపోవడంతో ఆటగాళ్ల భద్రతను దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ 21:57 గంటలకు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది.

### దంచేసిన ప్రియాన్ష్..

టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకోగా 830 గంటలకు టొలి బంతి పడింది. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్లోనే వరుసగా రెండు ఫోర్లతో ప్రియాన్ష్ ఆర్య(70) తన ఉద్దేశాన్ని చాటాడు. అనంతరం ప్రభ్‌సిమ్రన్ సింగ్(50 నాటౌట్) స్టార్క్‌ను టార్గెట్ చేస్తూ మూడ ఫోర్లు బాది 12 పరుగులు పిండుకున్నాడు. అనంతరం .. చమీర బౌలింగ్‌లో ప్రియాన్ష్ సిక్సర్‌తో పంజాబ్ స్కోర్ 4 ఓవర్లకే 50కి చేరింది. ఆ తర్వాత అక్షర్ పటేల్ బౌలింగ్‌లోనూ సిమ్రన్ 4, ప్రియాన్స్ 6 కొట్టగా 15 రన్స్ వచ్చాయి. వీళ్లిద్దరి మెరుపులతో పంజాబ్ 6 ఓవర్లకు వికెట్ కోల్పోకుండా 69 పరుగులు చేసింది. తొలి ఓవర్ నుంచి ఢిల్లీ బౌలర్లను ఉతికేస్తున్న ప్రియాన్ష్ 25 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన ప్రియాన్ష్ ఆ తర్వాత సింగిల్ తీసి యాభైకి చేరువయ్యాడీ చిచ్చరపిడుగు. ఆ తర్వాత సిమ్రన్ సైతం 28 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. దంచి కొడుతున్న ఈ జోడీని నటరాజన్ విడదీశాడు. 10వ ఓవర్ తొలి బంతికి ప్రియన్ష్‌ను ఔట్ చేసిన నటరాజన్ 122 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. దాంతో, ఢిల్లీ జట్టు ఊపిరిపీల్చుకుంది. శ్రేయాస్ అయ్యర్ క్రీజులోకి వచ్చిన కాసేపటికే ఒక ఫ్లడ్ లైట్ పని చేయలేదు. కాసేపటికే మరో రెండు ఆగిపోయాడు. దాంతో, అప్రమత్తమైన అధికారులు కరెంటు పునరుద్ధరణకు ప్రయత్నించారు. కానీ లాభం లేకపోవడంతో మ్యాచ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు.

# రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్‌కు బాంబు బెదిరింపు



'అపరేషన్ సిందూర్' తర్వాత భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సజావుగా కొనసాగడం అనుమానంగా మారింది. షెడ్యూల్ ప్రకారం లీగ్ కొనసాగుతుందని బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చెబుతున్నా.. అభిమానుల్లో ఏదో తెలీని గందరగోళం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు జరగాలంటే జట్లు వేర్వేరు వేదికలు తిరుగుతూ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే పాక్ దాడులకు పాల్పడవచ్చన్న అనుమానంతో భారత ప్రభుత్వం దేశంలో పలు విమానాశ్రయాలను మూసివేయించింది. ఇందులో ఐపీఎల్ మ్యాచ్‌లకు వేదికలైన చండీఘడ్, ధర్మశాల ఉన్నాయి. ఈ క్రమంలో మే 11న ధర్మశాలలో జరగాల్సిన పంజాబ్, ముంబై ఇండియన్స్ మ్యాచ్ అహ్మదాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది. తాజాగా ఓ వార్త ఐపీఎల్ వర్గాల్లో కలకలం రేపుతుంది. మే 16న జైపూర్‌లోని సువాయ్ మాన్ సింగ్ స్టేడియంలో జరగాల్సిన పంజాబ్, రాజస్థాన్ మ్యాచ్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. సువాయ్ మాన్ సింగ్ స్టేడియంను పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు దిగారు. ఈ ఈమెయిల్ ఇవాళ (మే 8) ఉదయం 9:13 గంటల సమయంలో వచ్చింది. వెంటనే అలర్ట్ అయిన రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్ పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు స్టేడియంను ఖాళీ చేయించారు. బాంబు స్క్వాడ్‌లు, తనిఖీ యూనిట్లతో స్టేడియంను జల్లెడ పట్టారు. స్టేడియంలో ఎలాంటి బాంబు లేదని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, నిన్న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌కు కూడా ఇలాంటి బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. స్టేడియంను పేల్చి వేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు దిగారు. అయితే పోలీసులు వెంటనే అలర్టై మ్యాచ్‌ను సజావుగా సాగేలా చూశారు. నిన్న ఈడెన్ గార్డెన్‌లో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్, సీఎస్‌కే తలపడ్డాయి. వరుసగా రెండు రోజులు ఐపీఎల్ వేదికలకు బాంబు బెదిరింపులు రావడాన్ని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సీరియస్‌గా తీసుకుంది. మ్యాచ్‌లకు ఎలాంటి ఆటంకం కలగకుండా సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంది. మరోవైపు భారత దళాలు పాక్‌లోని రావల్పిండి స్టేడియంపై చేసిన డ్రోన్ దాడి కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com